


# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

ఆదివారం,
అక్టోబర్ 27, 2024

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 8 వెల 4/-





# 39 మంది కానిస్టేబుళ్ల సస్పెన్షన్

టీజీఎస్పీ సిబ్బందిపై పోలీసు శాఖ చర్య

ఆందోళనలను ప్రేరేపిస్తున్నారని వేటు

నిరసనలను సహించం: డీజీపీ జితేందర్

వెట్టి నుంచి మాకు విముక్తి కల్పించండి..

బెటాలియన్లలో మట్టి పనులు చేయిస్తున్నారు

వాగులో ఇసుక, క్యాంపులో పైపులు మోస్తున్నాం

ఎస్పీ కాళ్లు మొక్కి.. కానిస్టేబుళ్ల కంటతడి

సిరిసిల్ల, హనుమకొండ, నల్లగొండలో నిరసన

రాష్ట్రంలోని వివిధ బెటాలియన్లలో జరుగుతున్న ఆందోళనలను పోలీసు శాఖ సీరియస్‌గా తీసుకుంది. సెలవుల విషయంలో ఇదివరకు ఉన్న పద్ధతినే అమలు చేస్తామని ప్రకటించినా.. నిరసనలు ఆగకపోవడంతో ఉన్నతాధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీస్ ఉద్యోగంలో ఉండి ధర్నాలు, ఆందోళనలకు నాయకత్వం వహిస్తున్న వారు, న్యూస్ ఛానెల్స్‌కి ఇంటర్వ్యూలు ఇస్తూ, సోషల్ మీడియాలో పోస్టింగ్స్ చేస్తూ.. ఆందోళనలను ప్రేరేపిస్తున్న వారిని పోలీసు శాఖ గుర్తించింది. తీవ్రమైన క్రమశిక్షణారాహిత్యానికి పాల్పడుతున్న 39 మందిని గుర్తించి సస్పెండ్ చేసింది. వీరిలో కానిస్టేబుళ్లు, హెడ్ కానిస్టేబుళ్లు ఉన్నారు. పోలీస్ యూనిఫాం క్రమశిక్షణకు మారుపేరని, యూనిఫాం సర్వీసులో ఉండి నిరసనలకు దిగడం సరికాదని డీజీపీ జితేందర్ అన్నారు. టీజీఎస్పీ విధులు కొన్ని దశాబ్దాల నుంచి అమల్లో ఉన్నాయని తెలిపారు. పోలీస్ నియామక సమయంలోనే కానిస్టేబుళ్లను సివిల్, ఏఆర్,

(మిగతా 2వ పేజీలో)

# 'కాఫర్ డ్యామ్' నిర్లక్ష్యం పాక్షికంగా నిజమే!

పీసీ ఘోష్ కమిషన్ క్రాస్ ఎగ్జామినేషన్‌లో రామగుండం సీఈ అంగీకారం



తక్కువ వ్యవధి, వ్యయంతో నిర్మించవచ్చనే బరాజ్ నిర్మాణంలో సికెంట్ పైల్స్ వాడినట్టు స్పష్టీకరణ

హైదరాబాద్: మేడిగడ్డ బరాజ్ నిర్మాణం పూర్తయ్యాక కాఫర్ డ్యామ్, షీట్‌పైల్స్‌ను పూర్తిగా తొలగించకపోవడంతో వరద ప్రవాహానికి అడ్డంకులు ఏర్పడి బరాజ్ దెబ్బతిందని జస్టిస్ పినాకి చంద్రఘోష్ కమిషన్ వ్యాఖ్యానించింది. ఇందుకు నీటిపారుదల శాఖ, నిర్మాణ సంస్థల నిర్లక్ష్యం కారణం కాదా? అని అధికారులను ప్రశ్నించగా 'పాక్షికంగా నిజమే'నని కాళేశ్వరం ప్రాజెక్టు రామగుండం సీఈ కె.సుధాకర్‌రెడ్డి అంగీకరించారు. కాళేశ్వరం ప్రాజెక్టులోని బరాజ్‌ల నిర్మాణంపై విచారణలో భాగంగా శనివారం ఆయన్ను కమిషన్ సుదీర్ఘంగా క్రాస్ ఎగ్జామినేషన్ చేసింది. ఒప్పందం ప్రకారం బరాజ్ కట్టాక నిర్మాణ సంస్థ కాఫర్ డ్యామ్‌ను ఎందుకు పూర్తిగా తొలగించలేదని నిలదీసింది. ఈ పనుల వ్యయాన్ని తొలి సవరణ అంచనాల్లో రూ. 61.21 కోట్లకు పెంచారని.. ఆ డబ్బును మిగుల్చుకోవాలని ఉద్దేశపూర్వకంగానే ఒప్పందాన్ని ఉల్లంఘించారని తప్పుబట్టింది. 2019లో వచ్చిన వరదలతో దెబ్బతిన్న మేడిగడ్డ బరాజ్‌ను నిర్మాణ సంస్థ నిర్వహించలేదని సుధాకర్‌రెడ్డి బదులిచ్చారు. 2020 వరదల్లో బరాజ్ దిగువన కాంక్రీట్ దిమ్మెలు కొట్టుకుపోగా పునరుద్ధరించాలని నిర్మాణ సంస్థను కోరారా? అని కమిషన్ ప్రశ్నించగా అప్పట్లో తానక్కడ లేనని బదులిచ్చారు. బరాజ్‌ల నిర్మాణం జరిగి అవి వినియోగంలోకి వచ్చినట్లు ధ్రువీకరించుకున్నాకే వర్క్ కంప్లీషన్ సర్టిఫికెట్లపై కౌంటర్ సంతకం చేశానని సమర్థించుకున్నారు. ఈ సర్టిఫికెట్ల జారీకి విధివిధానాలేవి లేవని ఆయన తెలపగా, కమిషన్ తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. విధివిధానాలు లేకున్నా రబ్బర్ స్టాంపులాగా సర్టిఫికెట్ల జారీకి మీ అంతరాత్మ ఎలా ఒప్పుకుందంటూ నిలదీసింది. మిమ్మల్ని

(మిగతా 2వ పేజీలో)

## నవంబరు 26న పార్లమెంటు ప్రత్యేక భేటీ





## రేపటి నుంచి ఆర్టీసీ కార్గో హెూం డెలివరీ సేవలు

::: రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పొన్నం



మూసీ సుందరీకరణ పేరుతో

## పేదల ఇళ్లు కూల్చొద్దు

హైదరాబాద్ అభివృద్ధికి నిధులు విడుదల చేయాలి: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



మూసీ నిర్వాసితుల కోసం

# టవర్లు

సకల సౌకర్యాలతో నిర్మిస్తాం: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

హైదరాబాద్: మూసీ నిర్వాసితులకు అద్భుతమైన జీవితాన్ని ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించిందని.. నిర్వాసితులకు అక్కడే అద్భుతమైన టవర్లు నిర్మిస్తామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. నిర్వాసితులు సకల సౌకర్యా లతో ఉండేలా ఏర్పాట్లు చేస్తామన్నారు. శనివారం హైదరాబాద్‌లోని హైటెక్స్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో భట్టి ప్రసంగించారు. మూసీ నిర్వాసితుల పిల్లల కోసం ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు ఏర్పాటు చేస్తామని చెప్పారు. నిర్వాసితులైన డ్వాక్రా మహిళల కు రూ.1,000 కోట్ల వడ్డీ లేని రుణాలు ఇస్తామని.. చిన్నతరహా పరిశ్రమలు ఏర్పా టు చేసి ఉపాధి కల్పిస్తామని తెలిపారు. పరీవాహక ప్రాంతంలో మురుగునీటి శుద్ధి కోసం 39 ఎస్టీపీలు (మిగతా 2వ పేజీలో)

# 4 నుంచి కులగణన..



80 వేల మంది ఎన్యుమరేటర్లతో ఇంటింటి సర్వే.. ప్రశ్నావళికి మంత్రివర్గం ఆమోదం

1 నుంచి గ్రామసభల్లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక.. ఉద్యోగులకు ఒక డీఏ విడుదలకు ఓకే

జీవో 317, 46లపై అసెంబ్లీలో చర్చించి ముందుకు

రూ.24,269 కోట్లతో మెట్రో రెండో దశకు ఆమోదం

ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యంతో రహదారుల నిర్మాణం

యంగ్ ఇండియా స్పోర్ట్స్ వర్సిటీ ఏర్పాటుకు గ్రీన్‌సిగ్నల్

నిర్ణయాల్ని వెల్లడించిన మంత్రులు పొంగులేటి, పొన్నం

భూ ఆక్రమణలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటాం

భూములు, భవనాల అనుమతుల్లో పారదర్శకత

2 లక్షల దాకా రుణమాఫీ పూర్తి చేస్తాం: సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్, అక్టోబరు 26 : ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టాలని నిర్ణయించిన కులగణన నవంబరు 4న ప్రారంభం కానుంది. ఇందుకోసం 80 వేల మంది ఎన్యుమరేటర్లు ఇంటింటికీ వెళ్లి వివరాలు సేకరించనున్నారు. ప్రతి ఎన్యుమరేటర్ 150 ఇళ్లలో సర్వే చేయనున్నారు. నవంబరు 19వ తేదీ వరకు ఈ సర్వే కొనసాగుతుంది. ఇందుకు సంబంధించిన ప్రశ్నావళిని రాష్ట్ర మంత్రివర్గం శనివారం ఆమోదించింది. ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి అధ్యక్షతన ఐదు గంటలపాటు జరిగిన మంత్రివర్గ సమావేశంలో కులగణనతోపాటు ఉద్యోగులకు ఒక డీఏ విడుదల చేయాలన్న నిర్ణయానికి ఆమోదం తెలిపారు. పెండింగ్‌లో ఉన్న ఐదు డీఏలకుగాను ఒక డీఏను దీపావళి పండుగ సందర్భంగా విడుదల చేయాలని నిర్ణయించారు. దీంతోపాటు స్పౌజ్, ఆరోగ్య సమస్యలు ఉన్నవారు, పరస్పర



# సీఎం రేవంత్‌ను ప్రజలే తరిమికొట్టే పరిస్థితి

కమీషన్ల కోసమే కొడంగల్ లిఫ్ట్ ప్రాజెక్టు

మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపణలు

హైదరాబాద్, అక్టోబరు 26 :సీఎం సొంత నియోజకవర్గమైన కొడంగల్‌లోనే కాంగ్రెస్‌పై తిరుగుబాటు మొదలైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కమీషన్ల కోసమే

(మిగతా 2వ పేజీలో)

# నేషనల్ బాడీ బిల్డింగ్ ఛాంప్ మమ్మద్ ముస్తఫాకు గోల్డ్



హైదరాబాద్ వార్త మిర్రర్ ప్రతినిధి గణేష్ సాగర్ : శంషాబాద్ క్లాసిక్ కన్వెన్షన్ హాల్లో నరేష్ సూర్య క్లాసిక్ షో ఆధ్వర్యంలో స్పాన్సర్ అనిమల్ బూస్టర్ న్యూట్రిషన్ నిర్వహించిన నేషనల్ బాడీ బిల్డింగ్ కాంపిటీషన్ లో 60 కేజీ కేటగిరిలో వివిధ ప్రాంతాల నుంచి పదిమంది బాడీ బిల్డర్స్ కాంపిటీషన్ లో పాల్గొన్నారు ఈ కాంపిటీషన్ లో విజేతగా నిలిచిన బాడీ బిల్డర్ మహమ్మద్ ముస్తఫా గోల్డ్ మెడల్ సాధించారు, నేషనల్ బాడీ బిల్డింగ్ కాంపిటీషన్ నిర్వహించిన నిర్వాహకులు మహమ్మద్ ముస్తఫా కు గోల్డ్ మెడల్, ప్రశంసా పత్రాన్ని అందజేశారు మహమ్మద్ ముస్తఫా ని అభినందించారు అనంతరం విజేత మహమ్మద్ ముస్తఫా మాట్లాడుతూ నేషనల్ బాడీ బిల్డింగ్ కాంపిటీషన్ లో గెలుపొందడం ఆనందంగా ఉందని అన్నారు ఇదే స్ఫూర్తితో మిస్టర్ ఇండియా టైటిల్ గెలుస్తానని తెలిపారు




# పోలీసు అమరులు చేసిన త్యాగాలను ప్రతి ఒక్కరు స్మరించుకోవాలి

## సిద్దిపేట పట్టణంలో సైకిల్ ర్యాలీ నిర్వహించడం జరిగింది

## ఉత్సవంగా పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులు

## పట్టణ పురవీధుల గుండా అమరవీరులను స్మరించుకుంటూ కొనసాగిన సైకిల్ ర్యాలీ



సిద్దిపేట జిల్లా (జనంతోడు) సిద్దిపేట లో పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా ఈరోజు ఉదయం హైదరాబాద్ రోడ్డు శ్రీనివాస్ థియేటర్ వద్ద సిద్దిపేట ఏసిపి జి మధు, జెండా ఊపి సైకిల్ ర్యాలీని ప్రారంభించారు, ఈ సందర్భంగా సిద్దిపేట ఏసిపి జి మధు, మాట్లాడుతూలి అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా ఈరోజు సైకిల్ ర్యాలీని నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సైకిల్ ర్యాలీ ముఖ్య ఉద్దేశం పోలీసు అమరవీరులు చేసిన త్యాగాలను ప్రజలకు తెలియజేయాలని ఉద్దేశంతో నిర్వహించడం జరుగుతుందని. పోలీసు అమరవీరులను అనునిత్యం స్మరించుకుంటూ, నిరంతరం ప్రజలలో చిరస్మరణీయంగా ఉండటానికి నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజలలో పోలీసుల సత్సంబంధాలను మెరుగుపరుచుకోవడానికి బాగా ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ ఇన్స్పెక్టర్ వాసుదేవరావు, టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్, త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్, సిద్దిపేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, వన్ టౌన్ ఎస్ఐ నరసింహారావు, మరియు విద్యార్థిని విద్యార్థులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా కంచర్ల వివాహ వార్షికోత్సవం వేడుకలు



విశాఖపట్నం వార్త మిర్రర్ : ప్రముఖ సినిమా నిర్మాత, ఉపకార్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఫిలిం ఎంప్లాయిస్ ఫెడరేషన్ చైర్మన్, కళా భోజ డాక్టర్ కంచర్ల అచ్యుత రావు, సుబ్బ లక్ష్మి దంపతుల వివాహ వార్షికోత్సవం వేడుకలు అంగ రంగ వైభవంగా జరిగాయి. దాబా గార్డెన్స్ లో గల అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రం లో శనివారం కంచర్ల యువసేన ఆద్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా నిర్వహించిన పలు నృత్యాలు ఆహూతులను ఇట్టే ఆకట్టుకున్నాయి. అనంతరం కంచర్ల దంపతులకు గజమాలతో ఘనంగా వివాహ వేడుకలు అట్టహాసంగా జరిగింది. అనంతరం దంపతులు కేకు కట్ చేశారు. వారి కుమారుడు, ప్రముఖ హీరో ఉపేంద్ర తల్లిదండ్రులకు కేకు తినిపించి వివాహ వార్షికోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కంచర్ల అచ్యుత రావు మాట్లాడుతూ, అభిమానులు, సన్నిహితులు మధ్య వివాహ వార్షికోత్సవం వేడుకలు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. కిరణ్మయి సంస్థ పిల్లలు నృత్యాలు, రామాయణం నృత్య రూపకం అందరినీ ఆకట్టుకుంది అని కొనియాడారు. ఎస్ ఎస్ ఎల్ ఎస్ క్రియేషన్స్ పతాకంపై తన కుమారుడు ఉపేంద్ర హీరోగా 8 సినిమాల్లో నటిస్తున్నాడు, ఒక సినిమా ఇప్పటికే విడుదల చేశాం అని తెలిపారు. తన కుమారుడు తొలి చిత్రం కంచర్ల కు యాది ద్ కుమార్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమా నవంబర్ తొలి వారంలో విడుదల అవుతుంది అన్నారు. సినిమా బడ్జెట్ ఐదు కోట్లు నుంచి 30 కోట్లకు పెరిగింది అని గుర్తు చేశారు. తెలుగు, హిందీ, తమిళం, మళయాలం, కన్నడం ఐదు భాషల్లో విడుదల చేస్తాం అన్నారు. ఆంధ్ర ప్రదేశ్ డైరెక్టర్లు పెద్ద సినిమాలు తీయలేరు అన్న అపవాదు హైదరాబాద్ లో వుంది. తాను ఏ పి ఫిల్మ్ ఇండస్ట్రీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యాను అని గుర్తు చేశారు. రాష్ట్రానికి తెలుగు చిత్ర పరిశ్రమ రావడానికి కృషి చేస్తున్న మంత్రి దుర్గేశ్ కి ధన్య వాదాలు తెలిపారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ దృష్టికి తీసుకు వెళ్ళగా, ఆయన కూడా సానుకూలంగా స్పందించారు అని తెలిపారు. విశాఖ పట్నం ఎందరో కళాకారులు వున్నారు అన్నారు. విశాఖ షూటింగ్ హబ్ గా అభివృద్ధి చెందుతోంది అన్నారు. అరకు వెలి సినిమా షూటింగ్ లకు ఎంతో అనుకూలంగా ఉంటుంది అన్నారు. బాల భాను సంఘం అర్చకులు కంచర్ల దంపతులకు ఆశీర్వచనం ఇచ్చారు. ఈ సందర్భంగా నూతన సంస్థ కలాభోజ డాక్టర్ కంచర్ల కల్చరల్ అసోసియేషన్ ను లోగో ఆవిష్కరించి కంచర్ల అచ్యుత రావు ప్రారంభించారు. ఈ సంస్థ ద్వారా శిక్షణ పొందిన వారికి తన సినిమాలు, ఇతర సినిమాల్లో కూడా అవకాశాలు కల్పిస్తాం అని పేర్కొన్నారు. ఈ సంస్థ ద్వారా ప్రతి నెల ఒక పెద్ద కార్య క్రమం నిర్వహిస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో సింహా చలం మాజీ ధర్మ కర్త గంట్ల శ్రీను బాబు, దర్శకుడు యాద్ కుమార్, మా అధ్యక్షుడు భయ్యా శ్రీనివాస్, లోకేష్, నెహ్రూ, జగదీష్, రాజేంద్ర ప్రసాద్, ఉపకార్ చారిటబుల్ ట్రస్ట్ మేనేజర్ సుధీర్, సభ్యులు అరుణ తదితరులు పాల్గొన్నారు.

# మోసపూరిత హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం

## కల్యాణ లక్ష్మి చెక్కులతో పాటు తులం బంగారం ఇవ్వాలి

## లబ్దిదారులకు కల్యాణ లక్ష్మి,సీఎంఆర్ఎఫ్,

## చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



మహేశ్వరం ప్రతినిధి వార్త మిర్రర్ అక్టోబర్ 26 : మహేశ్వరం మండల కేంద్రంలో మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో మహేశ్వరం మండల పరిధిలో మంజూరైన"కళ్యాణి లక్ష్మి-షాదీ ముబారక్ 56 చెక్కులు మరియు %జవీ=ఖీ% 30 చెక్కులను"లబ్ధిదారులకు పంపిణీ చేసిన మాజీ విద్యాశాఖ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యురాలు పి.సబితా ఇంద్రారెడ్డి,మాట్లాడుతూ :- కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత హామీలతో ప్రజలను మోసం చేసి గద్దెనెక్కిందన్నారు.6 గ్యారెంటీలు 420 పథకాల పేరుతో ప్రజలను తప్పుతోవ పట్టించిందని.కల్యాణ లక్ష్మి-షాది ముబారక్ ద్వారా ఇచ్చే లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇవ్వాలని,మహిళలకు రెండువేలు ఇవ్వాలని,సంపూర్ణ రుణమాఫీ వెంటనే చెయ్యాలని,రైతు భరోసా పదిహేను వేలు ఇవ్వాలని,కౌలు రైతులకు సంవత్సరానికి పన్నెండు వేలు ఇవ్వాలని,రైతు కూలీలకు పన్నెండు వేలు ఇవ్వాలని ఇలా ఎవ్వరికీ ఇవ్వకుండా రేవంత్ సర్కారు అన్యాయం చేసిందని.పైగా హైడ్రా చట్టాన్ని తీసుకొచ్చి హైదరబాద్ ను ఆగమాగం చేశారని ఇదే హైడ్రా పేరుతో ప్రజల దృష్టి మళ్లించే ప్రయత్నం చేస్తున్నారని.రాష్ట్రంలోని ప్రముఖ ఆలయాల పై ఒట్టు వేసి ఆ దేవుళ్ళకె పంగణామాలు పెట్టారని ప్రజలు అంటే రేవంత్ కు ఓ లెక్కా అని ఎద్దేవా చేశారు.కళ్యాణి లక్ష్మి-షాదీ ముబారక్ లబ్ధిదారులు లక్ష రూపాయల చెక్కుతో పాటు తులం బంగారం ఇస్తేనే చెక్కులు తీసుకుంటామని అనడం కొసమెరుపు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,అధికారులు,బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,కళ్యాణ్ లక్ష్మి-షాదీ ముబారక్ మరియు CMRF ద్వారా మంజూరైన లబ్ధిదారులు,ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# అల్ ఇండియా పంచాయత్ పరిషత్ దక్షిణాది రాష్ట్రాల కోఆర్డినేటర్ గా విజయ్ వర్మ పాకలపాటి

## జాతీయ గ్రామీణ స్థితిగతుల అధ్యయన కమిటీ ఛైర్మన్‌గా బాధ్యతలు

వార్త మిర్రర్, హైదరాబాద్ : మినిస్ట్రీ ఆఫ్ పంచాయతీరాజ్ అపెక్స్ బాడీగా మహాత్మా గాంధీ గ్రామస్వరాజ్య సాధన దిశగా అడుగులు వేస్తున్న అఖిల భారత పంచాయత్ పరిషత్ జాతీయ గ్రామీణ స్థితిగతులపై అధ్యయనం చేసేందుకై ఓ కమిటీని ఏర్పాటు చేసింది. దేశవ్యాప్తంగా మారుమూల గ్రామాలలో నేడు నెలకొని వున్న స్థితిగతులను అధ్యయనం చేసి ఆ నివేదికను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు అందచేయనుంది. ఈ కమిటీకి తెలుగు రాష్ట్రాలకు చెందిన వీస్. విజయ్ వర్మ పాకలపాటి చైర్మన్ గా వ్యవహరించనున్నారు. ఏ ఐ పి పి మెంబెర్ గా వున్న ఈయన్ని దక్షిణాది రాష్ట్రాల కోఆర్డినేటర్ గా నియమిస్తూ దక్షిణాది రాష్ట్రాలలో పంచాయత్ పరిషత్ బలోపేతంతో పాటు 28 రాష్ట్రాలు మరియు 8 కేంద్ర పాలిత ప్రాంతాలలోని మారుమూల గ్రామాలలో నెలకొన్న నేటి స్థితిగతులను సమగ్రంగా అధ్యయనం చేసే బాధ్యతను అప్పగించింది. ఈ మేరకు నియామక పత్రాన్ని అందించిన సంస్థ అధ్యక్షులు కేంద్ర మాజీ మంత్రి సుభోద్ కాంత్ సహా మాట్లాడుతూ గ్రామీణ వ్యవస్థలపై ఎంతో మమేకం వున్న విజయ్ వర్మ ఆయా రాష్ట్రాల అధ్యక్షులు కన్వీనర్లతో సమన్వయం చేసుకొని అధ్యయన అనంతరం ఈ నివేదికను అందచేస్తారని పేర్కొన్నారు.ఇది ఒక నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని , తద్వారా క్రింది స్థాయిలో నెలకొని వున్న నిధుల లభ్యత , మౌలిక వసతులు, సామాజిక సాంఘీక నేపథ్యాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు తెలియచేయడం , జరుగుతున్న పొరపాట్లను సరిదిద్దేలా సిఫార్సు చెయ్యడం జరుగుతుందని అన్నారు.ఢిల్లీ మయూరి విహార్ లోని ప్రధాన కార్యాలయంలో జరిగిన కార్యవర్గ సమావేశంలో ప్రసంగించిన విజయ్ వర్మ మాట్లాడుతూ 1992 లో చట్టంగా వచ్చిన పంచాయతీరాజ్ 73,74 వ ఎమెండ్ మెంట్ నేటికీ సంపూర్ణంగా అమలుకాకపోవడం శోచనీయమని ఈ అధ్యయనం ద్వారా వాస్తవ గ్రామీణ స్థితిగతులను లోతుగా అధ్యయనం చేస్తామని పేర్కొన్నారు.మహాత్మా గాంధీ ఆశయాలతో బల్వంత్ రాయ్ మెహతా, భారత రత్న లోక్ నాయక్ జై ప్రకాష్ నారాయణ్ గుల్జారీ లాల్ నందా లు ప్రారంభించిన ఈ సంస్థలో స్థానిక సంస్థల సభ్యులు అందరూ చేరి గ్రామీణ భారత వికాసానికై ప్రభుత్వాలకు సూచనలు చేయాలని పిలుపు నిచ్చారు. అధ్యక్షులు సుబోధ్ కాంత్ సహాయ్,వర్కింగ్ ప్రెసిడెంట్ అశోక్ చౌహాన్, జనరల్ సెక్రటరీ అనిల్ శర్మ , సెక్రటరీ ధ్యాన్ పాల్ సింగ్ మరియు 28 రాష్ట్రాల 8 కేంద్రపాలిత ప్రాంతాల అధ్యక్షులు , కన్వీనర్లు , తెలుగు రాష్ట్రాలనుండి సీనియర్ నాయకులు జన్ను రామచంద్రయ్య , ఎమ్ ఏ జలీల్ , పద్మనాభరెడ్డి , ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు .

# 'కాఫర్ డ్యామ్' నిర్లక్ష్యం పాక్షికంగా నిజమే!

మీరు ఇరకాటంలో పడేసుకుంటున్నారని మండిపడింది. దేశంలో జలాశయాల నిర్మాణంలో సికెంట్ పైల్స్ వినియోగించరని, అలాంటిది మేడిగడ్డ బరాజ్‌కు ఎందుకు వాడారని కమిషన్ ప్రశ్నించగా ఆ విషయం తనకు తెలియదని, వాటి డిజైన్లను సీఈ సీడీఓ ఇచ్చారని సుధాకర్‌రెడ్డి తెలియజేశారు. బరాజ్ కుంగిపోవడానికి మరో కారణంగా పునాదుల కింద సికెంట్ పైల్స్‌ను నిట్టనిలువుగా, క్రమబద్ధంగా నిర్మించలేదని నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్డీఎస్ఏ) నిపుణుల కమిటీ పేర్కొన్న విషయాన్ని కమిషన్ గుర్తుచేయగా ఆ ఆరోపణల్లో వాస్తవం లేదని ఆయన బదులిచ్చారు. సీఈ సీడీఓ డయాఫ్రమ్ వాల్ డిజైన్లు ఇచ్చినా దానికంటే తక్కువ వ్యవధి, వ్యయంతో నిర్మించవచ్చనే సికెంట్ పైల్స్‌కు మొగ్గు చూపినట్టు తెలిపారు. డీవాటరింగ్‌కు అంచనాల కంటే 49.6 శాతం అధిక చెల్లింపులను నిబంధనల ప్రకారమే చేశామని సుధాకర్ రెడ్డి తెలియజేశారు. టెండర్లు లేకుండానే నామినేషన్‌పై కాళేశ్వరం ప్రాజెక్టు డీపీఆర్ తయారీ బాధ్యతను వ్యాప్కోస్‌కు అప్పగించినట్టు సుదాకర్‌రెడ్డి తెలిపారు. టెండర్లు పిలవొద్దని ఎవరు ఆదేశించారని కమిషన్ ప్రశ్నించగా క్షేత్రస్థాయి పరీక్షల రికార్డులను వ్యాప్కోస్‌కు ఇవ్వాలని నాటి నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు ఆదేశించారని సుధాకర్‌రెడ్డి వివరించారు. ఆయన మంత్రిగా ఉన్నప్పుడు కాళేశ్వరం ఇరిగేషన్ ప్రాజెక్టు డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసినట్లు మరో ప్రశ్నకు బదులిచ్చారు.

# 'మా పార్టీలోకి చేరికలు ఆగలేదు'

## ::: టీపీసీసీ చీఫ్ మహేష్‌కుమార్ గౌడ్

ఢిల్లీ : తెలంగాణలో కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు ఆగలేదని స్పష్టం చేశారు టీపీసీసీ చీఫ్ మహేష్‌కుమార్ గౌడ్. దీనిలో భాగంగానే కొత్త, పాత నాయకులను సర్దుబాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఉన్నోళ్లను కాపాడుకునేందుకే కాంగ్రెస్ ఎమ్మెల్యేలు మాతో టచ్‌లో ఉన్నట్లు బీఆర్ఎస్ పార్టీ చెప్పుకుంటోందని మహేష్‌కుమార్ గౌడ్ ఎద్దేవా చేశారు. త్వరలో కాంగ్రెస్ పార్టీలోకి మరిన్ని చేరికలు ఉంటాయని ఢిల్లీలో మీడియాతో చిట్ చాట్‌లో మహేష్‌కుమార్ గౌడ్ తెలిపారు. 'కేటీఆర్‌తో సన్నిహితంగా ఇన్ అండ్ ఔట్ ఉన్నవాళ్లే కాంగ్రెస్‌లో చేరేందుకు సిద్ధంగా ఉన్నారు. జీవన్‌రెడ్డి అనుచరుడి హత్యపై విచారణ చేయాలని సీఎం కార్యాలయం నుంచి ఆదేశాలు ఇచ్చారు. మంత్రివర్గ విస్తరణ అధిష్టానం, సీఎం చేతుల్లో ఉంది. కేసీఆర్ అవినీతి పై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఆయన చేసిన తప్పులకు కేటీఆర్ రెండు, మూడు ఎల్లుకాదు 10 ఏళ్ళు జైలు శిక్ష కూడా తక్కువే.కాళేశ్వరం మతలబు ఏంటి? అంత వ్యయం పెట్టి కట్టాల్సిన అవసరం ఏం వచ్చింది. విద్యుత్ కొనుగోళ్లలో అవకతవకలు జరిగాయి. ఇప్పుడు చాలా తక్కువధరకే విద్యుత్ దొరుకుతుంది. విద్యుత్ చార్జీల పెంపు ఆలోచన లేదు. కేసీఆర్‌కు ఉన్న ఆర్థిక వెసులుబాటు మాకు లేదు. తెలంగాణ ఏర్పడ్డప్పుడు మిగులు బడ్జెట్‌తో ఉంది.. కానీ 10 ఏళ్లలో రూ. 8 లక్షల కోట్ల అప్పు చేశారు. తమ ప్రభుత్వం ఏ పథకాన్ని ఆపలేదు. త్వరలోనే పథకాలను గ్రౌండ్ చేస్తాం. గత 10 ఏళ్లలో విడతాల వారీగా చేసిన దాని కంటే మేము రుణమాఫీ చేసిన మొత్తం ఎక్కువ. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు, కేసీఆర్ చేసిన అప్పులను ప్రజలు అర్థం చేసుకోవాలి. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చుతాం. పథకాలని ఎగ్గొట్టే ఆలోచన లేదు. హైడ్రాలో ఒక్కటే పేద వాళ్ల ఇల్లు కూలింది. హైడ్రాపై సోషల్ మీడియాలో అనైతికంగా ప్రచారం చేస్తున్నారు. బీఆర్ఎస్ 10 ఏళ్ల పాలనలో యథేచ్ఛగా చెరువుల కబ్జా జరిగింది. వయనాడ్‌లో జరిగిన విధ్వంసం తెలంగాణ జరగకూడదనే యుద్ధ ప్రాతిపదికన మూసి ప్రక్షాళన చేపట్టాం. విడతల వారీగా మూసీ ప్రక్షాళన చేస్తున్నాం. హైడ్రా తో పేదవారికి నష్టం కలగకుండా చర్యలు తీసుకుంటాం' అని మహేష్‌గౌడ్ తెలిపారు.

# వామ్మో.. పసిడి దడ!

తెలుగు రాష్ట్రాలోని హైదరాబాద్, విశాఖపట్నం, విజయవాడ సహా వివిధ ప్రాంతాల్లో నేడు 22 క్యారెట్ల పసిడి తులం (10 గ్రాములు) ధర అమాంతం రూ.650 పెరిగి రూ.73,600 లకు చేరింది. 24 క్యారెట్ల బంగారం కూడా రూ.710 ఎగిసి రూ. 80,290 లను తాకింది. బెంగళూరు, చెన్నై, ముంబై ప్రాంతాలలోనూ ఇదేవిధంగా ధరలు భగ్గుమన్నాయి. దేశ రాజధాని అయిన ఢిల్లీలో కూడా ఈరోజు బంగారం ధరలు భారీగా ఎగిశాయి. 22 క్యారెట్ల బంగారంపై రూ.650 పెరిగి రూ.73,750 లను తాకగా, 24 క్యారెట్ల బంగారం కూడా రూ.710 పెరిగి రూ.80,440 వద్దకు ఎగిసింది. దేశంలో వెండి ధరలు శనివారం నిలకడగా ఉన్నాయి. క్రితం రోజున భారీగా కేజీపై రూ.3000 క్షీణించిన వెండి నేడు స్థిరంగా ఉంది. హైదరాబాద్‌లో ప్రస్తుతం కేజీ వెండి రూ.1,07,000 వద్ద కొనసాగుతోంది.

# జర్నలిస్టుల అక్రెడిటేషన్ల జీవో 1395 ను సవరించాలి

**మీడియా అకాడమీ ఛైర్మన్ ఏకపక్ష నిర్ణయాలను అడ్డుకోవాలి**

**అక్రెడిటేషన్ల విధి విధానాల కమిటీలో జర్నలిస్టు సంఘాలకు ప్రాతినిధ్యం ఇవ్వాలి**

**మంత్రి పొంగులేటికి టీడబ్ల్యూజేఎఫ్ విజ్ఞప్తి**



కాప్రా,వార్త మిర్రర్,అక్టోబర్ 26:జర్నలిస్టుల అక్రెడిటేషన్ కార్డులకు సంబంధించి నియమ నిబంధనల మార్పు కోసం ప్రభుత్వం జారీ చేసిన జీవో 1395 లోపభూయిష్టంగా ఏకపక్షంగా ఉందని,ఈ జీవోను వెంటనే సవరించి ప్రభుత్వం వేసిన అన్ని జర్నలిస్టు సంఘాలకు,చిన్న పత్రికలకు,మహిళా జర్నలిస్టులకు అవకాశం కల్పించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) డిమాండ్ చేసింది.ఈ మేరకు ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ప్రధాన కార్యదర్శి బి.బసవపున్నయ్య, ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం,బండి విజయ్ కుమార్,ఎల్గొయి ప్రభాకర్ తదితరులు శనివారం రాష్ట్ర సమాచార, పౌరసంబంధాలు, రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని కలిసి వినతి పత్రం సమర్పించారు.ఇటు ప్రభుత్వానికి,అటు ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ గురుతర బాధ్యతలను నిర్వర్తిస్తున్న జర్నలిస్టులు సమాజం బాగోగులే లక్ష్యంగా పనిచేస్తూ సర్కారుకు సహకరిస్తున్నారని, అలాంటి జర్నలిస్టులకు గుర్తింపు కోసం ప్రభుత్వం సమాచార శాఖ నుంచి అక్రెడిటేషన్ కార్డులను ఇస్తున్నదని అన్నారు.తెలంగాణలో 2015 లో అక్రెడిటేషన్ రూల్స్ తో పాటు జర్నలిస్టు సంఘాలకు ప్రాతినిధ్యం కల్పిస్తూ జీవో 239 ను అప్పటి ప్రభుత్వం విడుదల చేసిందని,రూల్స్ ఫ్రేమ్ చేయడానికి మాజీ సంపాదకులు రామచంద్ర మూర్తి నేతృత్వంలో అల్లం నారాయణ, కే.శ్రీనివాస్ రెడ్డి,క్రాంతికిరణ్,కే.శ్రీనివాస్ ఇతర సీనియర్ ఎడిటర్లతో కలిపి కమిటీ వేసి అక్రెడిటేషన్ ల మార్గదర్శకాలు రూపొందించారని తెలిపారు.వాటిని జీవో 239 ద్వారా ఆమోదించి గత పదేండ్లుగా అమలు చేస్తున్నారని,అయితే తాజాగా అక్రెడిటేషన్ రూల్స్ మార్చేందుకు ప్రభుత్వం జీవో 1395 ను జారీ చేసిందని,అయితే ఈ జీవో అసంబద్ధంగా ఉందని పేర్కొన్నారు.ఈ జీవో కు సవరణ చేయాలని డిమాండ్ చేశారు.ఈ జీవో లో సీనియర్ ఎడిటర్ లు కాకుండా మీడియా అకాడమీ ముసుగులో ఉన్న ఒక జర్నలిస్టు యూనియన్ చెందిన వారికే ప్రాతినిధ్యం కల్పించారని ఆరోపించారు. గతంలో ఇచ్చిన జీవో 239 ప్రకారం మూడు జర్నలిస్టు సంఘాలకు అవకాశం ఇవ్వాలని,కానీ ఇవ్వలేదని, అలాగే చిన్న పత్రికలను,మహిళా జర్నలిస్టులను పట్టించుకోలేదని వారు మంత్రితో అన్నారు.మీడియా అకాడమీ కనుసన్నల్లో ప్రభుత్వం ఏకపక్షంగా జారీ చేసిన ఈ కొత్త జీవోను ఖచ్చితంగా సవరించిన తరువాతే అక్రెడిటేషన్ కార్డుల నిబంధనలపై నిర్ణయం తీసుకోవాలని కోరారు.గతంలో నిబంధనలు రూపొందించిన పెద్దమనుషులే మళ్లీ ఇప్పుడు కొత్త నిబంధనల జపం చేస్తున్నారని,మీడియా అకాడమీ ముసుగులో ఉన్న ఒక యూనియన్ గానీ, మీడియా అకాడమీ గానీ జర్నలిస్టుల అక్రెడిటేషన్ల విషయంలో వాస్తవాలు చెప్పడం లేదని విమర్శించారు. తన ప్రాబల్యాన్ని పెంచుకునేందుకు ఆ యూనియన్ తప్పుడు చర్యలకు పాల్పడుతుందని,దానికి మీడియా అకాడమీ ఛైర్మన్ మద్దతు ఇస్తూ ప్రభుత్వాన్ని జర్నలిస్టుల్లో పలుచన చేసే ప్రయత్నం జరుగుతుందని అన్నారు.ఏకపక్ష ధోరణి,తప్పుడు నిర్ణయాల వల్ల ప్రభుత్వం విమర్శలకు గురయ్యే అవకాశం ఉందని, ఈ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా పునరాలోచించి తాజా జీవో 1395 ను సవరించాలని వారు కోరారు.జర్నలిస్టు సంఘాలతో పాటు చిన్నపత్రికలకు,మహిళా జర్నలిస్టులకు కమిటీలో అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం వారు సమాచార పౌరసంబంధాల శాఖ కమీషనర్ హనుమంతరావుకు ఇచ్చే వినతి పత్రాన్ని జాయింట్ డైరెక్టర్ జగన్ కు సమర్పించారు.మంత్రిని కలిసిన వారిలో ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శులు సలీమా,చంద్రశేఖర్,రాజశేఖర్,నేషనల్ కౌన్సిల్ మెంబర్ రమాదేవి,హెచ్.యూ.జే కార్యనిర్వాహక కార్యదర్శి నాగవాణి,పి.విజయ తదితరులు ఉన్నారు.

# సర్పంచ్ ఎన్నికల నోటిఫికేషన్ రాకముందే వడాయిగూడెం గ్రామంలో ఎన్నికల వాతావరణం

**తాజా మాజీ సర్పంచ్ గుండు మనీష్ గౌడ్ పోటీ చేయాలని కోరిన మాజీ సర్పంచులు, యువజన సంఘాల నాయకులు**

**గ్రామ అభివృద్ధిలో తన ముద్ర వేసిన మనీష్ గౌడ్**

**గ్రామస్తుల కోరిక మేరకు అవసరమైతే పోటీ చేస్తాం: టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి గుండు ముత్తయ్య గౌడ్**



వార్త మిర్రర్, మల్కాజ్ గిరి :గ్రామ పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ రాకముందే వడాయిగూడెం గ్రామం లో ఎన్నికల వాతావరణం నెలకొంది. గత సర్పంచ్ ఎన్నికల్లో చిన్న వయసులోనే సర్పంచ్ గా గెలుపొంది గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసిన తాజా మాజీ సర్పంచ్ గుండు మనీష్ కుమార్ గౌడ్ తిరిగి సర్పంచ్ గా పోటీలో ఉండాలని కోరుతూ గ్రామానికి చెందిన మాజీ సర్పంచులు, యువజన సంఘాల నాయకులు హైదరాబాదులోని మనీష్ నివాసానికి వచ్చి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచులు, యువజన సంఘాల నాయకులు మాట్లాడుతూ వాడయి గూడెం గ్రామంలో గతంలో ఎన్నడూ లేని గ్రామాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసిన ఘనత మనీష్ కే దక్కిందన్నారు. స్థానిక ఎమ్మెల్యే సహకారంతో గ్రామంలోని యువకుల కోసం ఓపెన్ జిమ్, స్మశాన వాటిక, సిమెంట్ రోడ్ లు,భూగర్భ డ్రైనేజీ తదితర సమస్యలను ఐదేళ్లలో పూర్తిచేసి ప్రభుత్వం నుంచి ఉత్తమ గ్రామపంచాయతీ అవార్డు తీసుకొని తమ గ్రామాన్ని ఆదర్శంగా నిలిపారని పేర్కొన్నారు. అప్పటి మంత్రి కేటీఆర్ కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ గ్రామపంచాయతీ అవార్డు అందుకున్నారని తెలిపారు. ఆదర్శ భావాలున్న యువకుడు రాజకీయాల్లోకి వస్తే ఎలా ఉంటుందో గత ఐదేళ్లలో మనీష్ గౌడ్ చేసి చూపించారని తెలిపారు. పదవిలో ఉన్నంతకాలం నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని తెలిపారు. కరోనా కష్టకాలంలో కూడా గ్రామ ప్రజలను అన్ని విధాల ఆదుకున్నారని, అవసరమైన నిత్యవసర సరుకులను పంపిణీ చేశారని తెలిపారు. గ్రామ అభివృద్ధి పై ఆయనకున్న పట్టుదల చూసి తిరిగి సర్పంచ్ గా పోటీ చేయాలని గ్రామానికి మరిన్ని మెరుగైన సేవలు అందించాలని పేర్కొన్నారు. అవసరమైతే మనీష్ ను ఏకగ్రీవంగా సర్పంచ్ గా ఎన్నుకొంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు రాసాల అమృత నరసింహ యాదవ్, కోట స్వామి, టిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి జక్కుల చంద్రయ్య యాదవ్, దుర్గామాత ఉత్సవ కమిటీ అధ్యక్షుడు బబ్బురి సుమన్ గౌడ్, ఎమ్మార్పీఎస్ నాయకులు కోట చంద్రశేఖర్, కోట సుధాకర్ ,మాజీ కో ఆప్షన్ నెంబర్ కోట స్వామి దాసు, చుక్కల మల్లయ్య గంధ మల్ల సత్తయ్య మహిళా సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.పుట్టిన గడ్డ రుణం తీర్చుకునేందుకు తమ వంతు కృషి తాను పుట్టిన గడ్డ రుణం తీర్చుకునేందుకు తన కుమారుడిని సర్పంచిగా పోటీలో నిలబెట్టి గ్రామ ప్రజల సహకారాలు, ఆశీస్సులతో గత ఎన్నికల్లో సర్పంచ్ గా గెలిపించుకున్నట్లు టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి గుండు ముత్తయ్య గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ముత్తయ్య గౌడ్ మాట్లాడుతూ గత ఎన్నికల్లో తనకు పోటీ చేసే అవకాశం లేకపోవడంతో తన కుమారుడిని ఎన్నికల్లో నిలబెట్టినట్లు తెలిపారు. మనీష్ ను సర్పంచిగా గెలిపించి అవకాశం కల్పించిన గ్రామ ప్రజల కోసం గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసినట్లు తెలిపారు. గ్రామపంచాయతీ ఏర్పడినప్పటి నుండి గ్రామంలో లేని అభివృద్ధిని మనీష్ చేసి చూపించాడని తెలిపారు. గ్రామ ప్రజల కోరిక మేరకు అవసరమైతే మళ్లీ పోటీ సర్పంచ్ గా చేస్తామని ముత్తయ్య గౌడ్ స్పష్టం చేశారు.



## ఉద్యమ నేతకి.రాంభూపాల్ రెడ్డి సన్మానం

కల్వకుర్తి అక్టోబర్ 26 వార్త మిర్రర్ ప్రతినిధి:-గెస్టు లెక్చరర్స్ సంఘం

రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గాఎన్నికైన కల్వకుర్తి ముద్దుబిడ్డతెలంగాణ ఉద్యమ నేతఉన్నత విద్యావంతులుఅయిల్ సదానందం గౌడ్ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగాశాలువా కప్పి సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి పార్టీ నాయకుడు రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న వ్యక్తి చదువుల్లో సరస్వతి పుత్రుడు, ఓ గొప్ప ఉపాధ్యాయుడు, అధ్యాపకుల హక్కుల కోసం నిరంతరం కృషి చేసే వ్యక్తి ఆయిల్ సదానందం గౌడ్ గెస్ట్ లెక్చరర్స్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఏకగ్రీవం కావడం చాలా సంతోషం గా ఉందని కల్వకుర్తి బిజెపి జిల్లా పార్టీ నాయకుడు రాం భూపాల్ రెడ్డి,శేఖర్ రెడ్డి. ఆనందం వ్యక్తం చేశారు.



## గాయపడిన కార్యకర్తను పరామర్శించిన మాజీ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజి ఆచారి

కల్వకుర్తి అక్టోబర్ 26 వార్త మిర్రర్ ప్రతినిధి:-కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండలం, అజిలాపుర్ గ్రామానికి చెందిన బిజెపి కార్యకర్త కాలే శివలింగం ఇటీవల ప్రమాదం లో కాలుకి ఫ్యాక్చర్ కావడం జరిగింది. విషయాన్ని తెలుసుకున్న జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజి ఆచారి వెంటనే స్పందించి కార్యకర్త నివాసానికి వెళ్లి పరామర్శించాడు.ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నాడు. అధైర్య పడొద్దు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. తక్షణమే ఆర్థిక సహాయం అందజేశాడు. పార్టీకి కార్యకర్తలే బలం అని వారు లేకుంటే పార్టీకి మనుగడ లేదని కార్యకర్తలకు ఎప్పుడు అందుబాటులో ఉండాలని అన్నారు.



## అంగన్వాడి కేంద్రంలో మరుగుదొడ్ల నిర్మాణం... ఉప్పల చారిటబుల్ ట్రస్ట్

కల్వకుర్తి అక్టోబర్ 26 వార్త మిర్రర్ ప్రతినిధి:- తలకొండపల్లి మండలం జంగారెడ్డిపల్లి గ్రామంలో అంగన్వాడీ పాఠశాలలో మరుగుదొడ్లు లేక పిల్లలు ఇబ్బంది పడుతుండడం చూసి మాజీ ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్ ద్వారా విషయం తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్,తలకొండపల్లి మాజీ జడ్పీటీసీ,మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ తన ట్రస్ట్ ద్వారా మరుగుదొడ్డు ఏర్పాటు చేయించి పాఠశాలకు అప్పగించడం జరిగింది. ఇందుకు సహకరించిన వెంకటేష్ కి అలాగే ఎంపీపీ కి మాజీ ఉప సర్పంచ్ మల్లేష్ కి అంగన్వాడీ టీచర్ గిరిజ మరియు విద్యార్థులు తల్లితండ్రులు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేసారు.



## సీసీ కెమెరాల ఏర్పాటుకు లక్ష రూపాయలు విరాళాలు.

## - మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్

కల్వకుర్తి.తలకొండపల్లి.అక్టోబర్ 26 వార్త మిర్రర్ ప్రతినిధి:-తలకొండపల్లి మండల కేంద్రంలో సీసీ కెమెరాలు లేక మండల ప్రజలు తీవ్ర ఇబ్బందిలు పడుతున్నారు.ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్, తలకొండపల్లి ఎస్సై శ్రీకాంత్ కి 100000 లక్ష రూపాయలు సీసీ కెమెరాల ఏర్పాటుకు కు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కండె జగదీశ్వర్,తలకొండపల్లి మాజీ సర్పంచ్ లలిత జోతయ్య,పెరుమళ్ళ ఆంజనేయులు,సింగిల్ విండో డైరెక్టర్సపోతుగంటి యాదయ్య, కటికల శేఖర్,మాజీ ఎంపీటీసీ జంగయ్య,చలిచీమల మల్లేష్, పోతుగంటి మల్లేష్,పేరుమల శీను,పొన్నగంటి రవికుమార్, విటల్,పోతుగంటి వెంకటయ్య,దశరథ,నూకం కోటీశ్వర్,కటికల పాండు, కటికేల మధు,రొయ్యల యాదయ్య,ఇటమోని సత్తయ్య,ఇటమోని వెంకటేష్,బొజ్జం మల్లేష్,బొజ్జంమహేష్,శ్రీరాములు,మహేష్,ప్రశాంత్,డాక్టర్ రవి,దీప్లా,కర్ణ,రవి పాల్గొన్నారు,



## జననేత కటకం నర్సింగ్ రావు కు జన్మదిన శుభాకాంక్షల వెల్లువ

## విశ్వసనియత విలువలకు నిలువెత్తు నిదర్శనం కటకం నర్సింగ్ రావు

నాగోల్ వార్త మిర్రర్ ప్రతినిధి గణేష్ సాగర్

నాగోల్ అవేర్ ఫౌండేషన్ కార్యాలయంలో బడుగు బలహీన వర్గాల నాయకుడు, విద్యావేత్త,అవేర్ ఫౌండేషన్ అధినేత కటకం నర్సింగ్ రావు గారి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి పలు జిల్లాల నుంచి బీసీ సంఘాల నాయకులు, ఆర్ఎస్ఎస్, విశ్వహిందూ పరిషత్ ప్రముఖు లు బిజెపి రాష్ట్ర నాయకులు బిసి కుల సంఘాల నాయకులు రిటైర్డ్ ఉద్యోగ సంఘాల నాయకులు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు కటకం నర్సింగరావు గురించి నాయకులు మాట్లాడుతూ విశ్వసనీయత విలువలకు నిలువెత్తు నిదర్శనం కటకం నర్సింగ్ రావు అని అన్నారు అవేర్ ఫౌండేషన్ స్థాపించి పర్యావరణం పై అనేక సమస్యలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి గొప్ప పర్యావరణ ప్రేమికుడు అని అన్నారు తన ముందున్న వారికి ఈ ఆపద వచ్చిన ఆదుకోవడంలో ముందు ఉంటాడని తెలిపారు. బీసీలు రాజకీయంగా ఎదగాలని లక్ష్యం పెట్టుకొని బీసీలను ప్రజాప్రతినిధులుగా ఎదగాలని ఎంతగానో తపిస్తారని తెలిపారు, మీరు చేసే ఆలోచన అడుగులో మేము అడుగుతామని తెలిపారు ఇలాంటి పుట్టినరోజు ప్రజల మధ్యనే ప్రతి సంవత్సరం ఇలానే జరుపుకోవాలని కోరారు

## అవేర్ ఫౌండేషన్ అధినేతకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వార్త మిర్రర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గోల్లూరి గణేష్ సాగర్



నాగోల్ వార్త మిర్రర్ ప్రతినిధి

నాగోల్ అవేర్ ఫౌండేషన్ రాష్ట్ర కార్యాలయంలో బడుగు బలహీన వర్గాల నాయకుడు, విద్యావేత్త,అవేర్ ఫౌండేషన్ అధినేత కటకం నర్సింగ్ రావు గారి 61వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి యాదాద్రి జిల్లా వార్త మిర్రర్ ప్రతినిధి గొల్లూరి గణేష్ సాగర్ హాజరై కటకం నర్సింగ్ రావు గారికి పూల బొకే అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా గణేష్ సాగర్ మాట్లాడుతూ విద్యార్థులకు యువతకు పర్యావరణ పరిరక్షణకాయ్ భూమి కాలుష్యం "నీటి కాలుష్యం" గాలి కాలుష్యం" పై ఎన్నో అవగాహన కార్యక్రమాలను నిర్వహించి సమాజ బాగు కోసం బడుగు బలహీన వర్గాల కోసం బిసి చేతివృత్తుల వారి ఐక్యతకై అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ బీసీల చైతన్యం కోసం ప్రజల్లో ఉంటూ అందరికీ ఆదర్శంగా ఉంటున్న కటకం నరసింహారావు ఒక సంఘసంస్కర్త, పర్యావరణ ప్రేమికుడు, విద్యావేత్త, అవేర్ ఫౌండేషన్ అధినేత ఇలాంటి జన్మదిన వేడుకలను ప్రజల మధ్య మరెన్నో జరుపుకోవాలని అన్నారు గొల్లూరి గణేష్ సాగర్



## యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి:ఎంపీ ఈటెల

## - చర్లపల్లి సిఐఏ లో మెగా జాబ్ మేళ

కాప్రా,వార్త మిర్రర్,అక్టోబర్ 26:జాబ్ మేళాల నిర్వహణతో నిరుద్యోగ యువతకు ఎంతో మేలు జరుగుతుందని మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు.చెర్లపల్లి ఇండస్ట్రీస్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళ ను ఎస్.జి.ఫౌండేషన్,వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ తో నిర్వహించారు.సుమారు10 వేల మంది నిరుద్యోగ విధ్యాతులు పాల్గొన్నారు.ఈ జాబ్ మేళ కి ముఖ్య అతిథిగా ఈటెల రాజేందర్ పాల్గొన్నారు.చెర్లపల్లి ఇండస్ట్రీస్ దాదాపు 100 కంపెనీ లు ఎంప్లాయిస్ ను తీసుకోవడం జరిగింది.అందులో 300 కంటే ఎక్కువ గానే జాబ్ లో తీసుకున్న వారికీ అప్పుడే ఆఫర్ లేటర్ ఈటెల రాజేందర్ చేతుల మీదుగా అందజేశారు.ఈకార్య క్రమములో గోవిందా రెడ్డి,సుధాకర్ ఘండి,ఎస్.జి ఫౌండషన్ ఫౌండేర్,వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ జాబ్ మేళ ఇన్ చార్జ్ శ్రీనివాస్ రోషి రెడ్డి,చంద్ర శేఖర్ రెడ్డి,వెంకటేశ్వర రెడ్డి,రాము,శ్రీనివాస్,కిషోర్ కుమార్, మోహన్,తదితరులు పాల్గొన్నారు .



## కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత హామీలతో ప్రజలను మోసం చేస్తుంది...సబితా ఇంద్రారెడ్డి

వార్త మిర్రర్ ( రంగారెడ్డి జిల్లా ప్రతినిధి ) .. అక్టోబర్ 26 ==మహేశ్వరం మండల కేంద్రంలో మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో మహేశ్వరం మండల పరిధిలో మంజూరైన"కళ్యాణి లక్ష్మి-షాదీ ముబారక్ 56 చెక్కులు మరియు సీఎంఆర్ ఎఫ్ 30 చెక్కులను"లబ్ధిదారులకు పంపిణీ చేసిన మాజీ విద్యాశాఖ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యురాలు పి.సబితా ఇంద్రారెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ :- కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత హామీలతో ప్రజలను మోసం గద్దెనెక్కిందన్నారు.6 గ్యారెంటీలు 420 పథకాల పేరుతో ప్రజనను తప్పుతోవ పట్టించిందని. కల్యాణ లక్ష్మి-షాది ముబారక్ ద్వారా ఇచ్చే లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇవ్వాలని,మహిళలుకు రెండువేలు ఇవ్వాలని,సంపూర్ణ రుణమాఫీ వెంటనే చెయ్యాలని,రైతు భరోసా పదిహేను వేలు ఇవ్వాలని,కౌలు రైతులకు సంవత్సరానికి పన్నెండు వేలు ఇవ్వాలని,రైతు కూలీలకు పన్నెండు వేలు ఇవ్వాలని ఇలా ఎవ్వరికీ ఇవ్వకుండా రేవంత్ సర్కారు అన్యాయం చేసిందని.పైగా హైడ్రా చట్టాన్ని తీసుకొచ్చి హైదరబాద్ ను ఆగమాగం చేశారని ఇదే హైడ్రా పేరుతో ప్రజల దృష్టి మళ్లించే ప్రయత్నం చేస్తున్నారని.రాష్ట్రంలోని ప్రముఖ ఆలయాల పై ఒట్టు వేసి ఆ దేవుళ్ళకె పంగణామాలు పెట్టారని ప్రజలు అంటే రేవంత్ కు ఓ లెక్కా అని ఎద్దేవా చేశారులికళ్యాణి లక్ష్మి-షాదీ ముబారక్ లబ్ధిదారులు లక్ష రూపాయల చెక్కుతో పాటు తులం బంగారం ఇస్తేనే చెక్కులు తీసుకుంటామని అనడం కొసమెరుపు ఈ కార్యక్రమంలో. ప్రజా ప్రతినిధులు,అధికారులు,బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,కళ్యాణ్ లక్ష్మి-షాదీ ముబారక్ మరియు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# బీసీ ప్రచార రధాలు ప్రారంభం... నవంబర్ 3న బీసీ గర్జనను విజయవంతం చేయాలి

## బీసీ జేఏసీ



మిర్యాలగూడ అక్టోబర్ 26:-( వార్త మిర్రర్ ప్రతినిధి) మిర్యాలగూడలో ఈ నెల 3న జరుగనున్న బీసీ గర్జనను విజయవంతం చేయాలని బీసీ జెఏసి కోరింది. శనివారం మధ్యాహ్నాం ఒంటిగంటకు మిర్యాలగూడ జ్యోతిబా పూలే బీసీ భవన్ దగ్గర ప్రచార రధాలు ప్రారంభించారు. ప్రచార రధాలు గ్రామ గ్రామాన బీసీల చైతన్య యాత్రగా బీసీలను ఒక దగ్గర తీసుకొచ్చే విధంగా ఈ రధాలు ఉపయోగపడతాయని బిసి జెఏసి నాయకులు అన్నారు. కో కన్వీనర్ టీ.అర్జున్ అధ్యక్షతన బీసీ జెఎసి కన్వీనర్ మారం శ్రీనివాస్, కో కన్వీనర్ కోల సైదులు ముదిరాజ్, తిరుమలగిరి అశోక్ మాట్లాడుతూ జరగబోయే బీసీ గర్జన కార్యక్రమానికి ముఖ్య నాయకులు రాష్ట్రం నలుమూలల నుండి వస్తున్నారన్నారు. జనాభా దామాషా ప్రకారం అన్ని రంగాల్లో బీసీ వాటా బీసీలకు దక్కాలని, బీసీలకు రాజ్యాధికారం దక్కాలని, చట్ట సభల్లో బీసీలకు యాభై శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్లతో బీసీ మేధావులతో సమావేశం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. గర్జనకు శాసనమండలి సభ్యులు తీన్మార్ మల్లన్న, ఆర్.కృష్ణయ్య, నేతి విద్యాసాగర్, జాజుల శ్రీనివాస్ గౌడ్, రిటైర్డ్ ఐఏఎస్ చిరంజీవులు, విద్యుత్ బిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు కోడెపాక కుమార స్వామి, ముత్యం వెంకన్న గౌడ్, మేకపోతుల నరేందర్ గౌడ్ తదితరులు రానున్నారన్నారు. కార్యక్రమంతో భవిష్యత్ కార్యాచరణ రూపొందించనున్నామని తెలిపారు. ప్రభుత్వాలు మారిన బీసీ సరైన న్యాయం జరుగట్లేదన్నారు. బీసీలను అన్ని పార్టీలు ఓట్లేసే వారుగానే చూస్తున్నాయన్నారు. బీసీలకు రాజ్యాధికారం బీసీలంత ఏకమై పోరాటం కొనసాగిస్తామన్నారు. వచ్చే నెల 3న జరిగే సమావేశానికి మిర్యాలగూడ నియోజకవర్గం నుండి అన్ని బీసీ సంఘాలు, కుల సంఘాల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో దాసరాజు జయరాజు, పి. శ్రీనివాస్ సింగు రాంబాబు, సింగు కృష్ణ, మహేష్ గౌడ్, పున్న రాములు, ఈశ్వరచారి పాల్గొన్నారు.

# ఉధృతమవుతున్న బీసీల రాజ్యాధికార ఉద్యమం

### త్వరలో ఉత్తర తెలంగాణ వ్యాప్తంగా భారీ బీసీ బహిరంగసభ

### బీసీల రాజకీయ చైతన్యాన్ని ఢిల్లీ కోటకు వినిపిస్తాం

### - దాసు సురేష్ అధ్యక్షులు,బీసీ రాజ్యాధికార సమితి



హనుమకొండ వార్త మిర్రర్ ప్రతినిధి....బ్రాహ్మణుల నుండి రాజ్యాధికారాన్ని రెడ్డిలు లాక్కున్నారని తమ తర్వాత బీసీలు రాజ్యాధికారాన్ని చేపట్టడం తధ్యమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తమకు గతంలో చెప్పిన మాటలు బీసీల రాజ్యాధికార ఉద్యమానికి స్ఫూర్తిదాయకమని బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేష్ తెలిపారు.. శనివారం హనుమకొండ జిల్లాలోని ఎర్రగట్టు గుట్ట వద్ద గల బిసి రాజ్యాధికార సమితి ప్రాంతీయ కార్యాలయంలో హనుమకొండ జిల్లా అధ్యక్షులు గాజు యుగంధర్ యాదవ్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన బీసీ నాయకత్వ శిక్షణ మరియు ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్త కమిటీల నిర్మాణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేశ్ నూతనంగా నియామకం అయిన మండల , నియోజకవర్గ స్థాయి నాయకులకు నియామక పత్రాలు అందజేశారు.. త్వరలో నిర్వహించబోయే ఉత్తర తెలంగాణ వ్యాప్త భారీ బహిరంగ సభను విజయవంతంగా నిర్వహించడానికి అవసరమైన దిశా నిర్దేశం చేశారు.బీసీల రాజకీయ ఎదుగుదల ఆవశ్యకతను నాయకులకు వివరించారు.. తదనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో దాసు సురేష్ మాట్లాడుతూ గతంలో రేవంత్ రెడ్డి సూచించిన బీసీలకు రాజ్యాధికారం బలమైన క్షేత్రస్థాయి నాయకత్వం నిర్మాణంతోనే సాధ్యమవుతుందనీ అందువల్లనే తాము క్షేత్రస్థాయి నిర్మాణంపై దృష్టి పెట్టామన్నారు.. బీసీల నాయకత్వ నిర్మాణంలో భాగంగా బీసీల ఓటును, నోటును బయటకు పోనీయకుండా కట్టడి చేసే దిశగా భవిష్యత్తు కార్యాచరణ ఉంటుందని తెలిపారు.. త్వరలోనే ఉత్తర తెలంగాణ వ్యాప్తంగా భారీ బహిరంగ సభను నిర్వహించనున్నామని ఈ సమావేశానికి భారతదేశ ప్రముఖ బీసీ నాయకులను ఆహ్వానిస్తామన్నారు.. తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్, సమాజ్ వాదీ పార్టీ జాతీయ అధ్యక్షులు అఖిలేష్ యాదవ్, ఆర్జెడి ముఖ్యనేత తేజస్వి యాదవ్, బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ లను ఆహ్వానించే యోచనలో ఉన్నామని దాసు సురేష్ తెలిపారు. ప్రస్తుత దేశ రాజకీయాలు బీసీల చుట్టే తిరుగుతున్నాయనీ, ప్రధాన రాజకీయ పార్టీలు అన్ని బీసీల ఓట్లపైనే ఆధారపడేలా తమ భవిష్యత్ ఉద్యమాన్ని నిర్మిస్తామన్నారు.. కాంగ్రెస్ పార్టీ చేపట్టనున్న తెలంగాణ వ్యాప్త కులగణనను తాము స్వాగతిస్తున్నామనీ, ఇదే తరుణంలో బీసీలు కేవలం 42 శాతం రిజర్వాషన్లకు పరిమితం కాకుండా బీసీల లెక్క మేరకు 54 శాతం రాజకీయ వాటాను సాధిస్తామన్నారు.. తమిళనాడు తరహాలో బీసీల రిజర్వేషన్లను తెలంగాణ ప్రభుత్వం పెంచడంతోపాటు, పెంచిన కోటాను చట్టబద్ధం చేసే విధంగా అవసరమైన రాజ్యాంగ సవరణను కేంద్ర ప్రభుత్వంపై రాజకీయ ఒత్తిడి కలుగజేయడం ద్వారా షెడ్యూల్ 9 లో చేర్చి బీసీల పట్ల తమ నిబద్ధత నిరూపించుకోవాలన్నారు.. తెలంగాణ ప్రభుత్వం విద్యార్థులకు బకాయి పడ్డ ?7850 కోట్ల రూపాయలను ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలన్నారు. పాఠశాలల దీనావస్థను దూరం చేయాలన్నారు.. గురుకులాలకు సొంత భవనాలను నిర్మించాలన్నారు.. రిటర్న్ ఆన్ ఇన్వెస్ట్మెంట్,బిజినెస్ వాల్యూ లేని మూసి ప్రక్షాళనను తాత్కాలికంగా నిలుపుదల చేసి పేరరుకుపోయిన విద్యార్థుల,నిరుద్యోగుల,ప్రభుత్వ ఉద్యోగుల,పెన్షనర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల వల్ల బిసి, ఎస్సీ ఎస్టీ విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని జనరల్ కోటలో (50 శాతం నందు) ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు 10 శాతం ఇవ్వాల్సి ఉండగా మొత్తం 100% సీట్లలో 10 శాతాన్ని కేటాయించడం చట్ట విరుద్ధమని, ప్రభుత్వం తెలంగాణలో ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను రద్దు చేయడంతో పాటు దొడ్డి దారిన ప్రవేశపెట్టిన జీవో నెంబర్ 29ను రద్దు చేయాలని కోరారు..త్వరలోనే పూర్తిస్థాయి తెలంగాణ వ్యాప్త కమిటీలను నిర్మాణం చేసి దిక్కులు పేక్కటిల్లేలా గల్లి నుండి ఢిల్లీ వరకు తమ సింహగర్జనను వినిపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిసి రాజ్యాధికార సమితి రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు ఏరుకొండ హైమావతి , సీనియర్ మహిళా నాయకురాలు కత్తుల కవిత , ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ ముంజాల రాజేందర్ , గౌరవ అధ్యక్షులు జూలూరు రమేష్ గౌడ్ ,మహబూబాద్ జిల్లా అధ్యక్షులు గండి వీరేందర్ గౌడ్ , హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ ప్రసాద్ , వర్కింగ్ ప్రెసిడెంట్ గుండా చందు, కార్యదర్శి కల్లెబోయిన సురేందర్ , యూత్ అధ్యక్షులు రావుల శ్రీకాంత్ , హనుమకొండ జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఆరేపల్లి రాజు , పంజాల రాకేష్ , జగన్ , రవి , మార్గరాజు , సంపత్ , హరీష్ , కొడాలి రాజు , సముద్రాల లింగమూర్తి , ఇప్ప కిరణ్ , కేయూ జేఏసీ నాయకులు వీరబోయిన తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# మదర్ థెరేసా సొసైటీ సేవలు ఎంతో గొప్పవి

## చౌటుప్పల్ ఏసిపి మధుసూదన్ రెడ్డి



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి అక్టోబర్ 26

దిక్కు మొక్కు లేని అనాధలకు మదర్ తెరెసా సొసైటీ చేసే సేవ ఎంతో గొప్పదని చౌటుప్పల్ ఏసీపీ పీ. మధుసూదన్ రెడ్డి అన్నారు. చౌటుప్పల్ లోని అనాథ ఆశ్రమంలోని 600 మంది మానసిక దివ్యాంగులకు హైదరాబాదుకు చెందిన మదర్ తెరెసా సోషల్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో సమకూర్చిన రూ. నాలుగు లక్షలు విలువైన నిత్యావసర సరుకులు, నూతన వస్త్రాలు దుప్పట్లు గీజర్లు ఫ్యాన్లు ఆయన చేతులమీదుగా శనివారం పంపిణీ చేసి మాట్లాడారు. సమాజంలో ఆదరణ లేక మానసికంగా అనారోగ్యం తో ఎంతోమంది నిరుపేదలు బాధలు పడుతున్నారని రోడ్ల వెంట చెత్తకుప్పల వెంట తిరుగుతూ ఆకలితో అలమటిస్తున్నారని తెలిపారు. అలాంటి వారి ఆకలి బాధ తీర్చేందుకు, వారి జీవితాల్లో సంతోషం నింపేందుకు మదర్ తెరెసాను ఆదర్శంగా తీసుకుని ఈ సొసైటీ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు అభినందించారు. పుట్టినప్పుడు ఏమీ తీసుకురామని పోయేటప్పుడు తీసుకు వెళ్ళేది ఏమీ ఉండదని గుర్తించి తమ సంపాదనలు కొంత అనాథల కోసం కేటాయించి వారికి సేవలు అందిస్తున్నందుకు మదర్ తెరిసా సోషల్ సర్వీస్ సొసైటీ సభ్యులను ఆయన ప్రశంసించారు. పోలీస్ ఇన్స్పెక్టర్ మన్మధ కుమార్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ ఈ సొసైటీని ఆదర్శంగా తీసుకుని తమ శక్తి మేరకు సేవా కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు తాము సైతం సేవా కార్యక్రమాలు పోలీసు శాఖ ద్వారా నిర్వహించనున్నట్టు ప్రకటించారు. అనాధ ఆశ్రమ నిర్వాహకుడు గట్టు శంకర్ మాట్లాడుతూ, అనాధల ఆకలి తీర్చేందుకు నిత్యావసర సరుకులు సరఫరా చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. దాతలు అందించే సహకారాన్ని అనాథల ఆకలి తీర్చేందుకే వినియోగిస్తామని ఈ పుణ్యం దాతలకే దక్కుతుందని అన్నారు. మదర్ థెరీసా సోషల్ సర్వీస్ సొసైటీ అధ్యక్షుడు కిరణ్ మాట్లాడుతూ, అవసరమైన వారికి సేవ చేస్తే ఆత్మసంతృప్తి లభిస్తుందని దేవుడి ఆశీర్వాదం దొరుకుతుందని అన్నారు. సొసైటీ ప్రధాన కార్యదర్శి ఎలీషా మాట్లాడుతూ, 23 ఏళ్లుగా తమ సొసైటీ ద్వారా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వెల్లడించారు. విద్యాభివృద్ధికి మహిళా సంక్షేమానికి, వృద్ధులను చేరదీయ డానికి, అనాథల పునరావాసానికి తమ సొసైటీ ద్వారా సేవలందిస్తున్నామని వివరిం చారు. సొసైటీ డైరెక్టర్ సుధీర్ మాట్లాడుతూ ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న అని మదర్ తెరెసా చెప్పిన సిద్ధాంతాన్ని తాము ఆచరణలో పెడుతున్నామని తెలిపారు. సామాజిక కార్యకర్తలు పర్ని శివారెడ్డి సుక్కా సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు. అనాథలకు నిత్యావసర సరుకులు అందించినందుకు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు మదర్ తెరెసా సొసైటీ అధ్యక్షుడు కిరణ్ ప్రధాన కార్యదర్శి ఎలీషా, డైరెక్టర్ సుధీర్ లను ఏసీబీ మధుసూదన్ రెడ్డి సన్మానించారు.



## తెలుగుదేశం పార్టీ సభ్యత నమోదు కార్యక్రమం

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి అక్టోబర్ 26

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రారంభించడం జరిగినది. ఈ కార్యక్రమం తెలుగు రెండు రాష్ట్రాలలో తెలుగు ప్రజలను అటువంటి ప్రాంతాలలో సభ్యత్వ నమోదు శ్రీకారం చుట్టినారు అందులో భాగంగా హైదరాబాద్ ఎన్టీఆర్ టెస్ట్ భవన్ లో తెలంగాణ రాష్ట్ర నాయకుల సమక్షంలో నూతన సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగినది.ఈ కార్యక్రమం ఈ కార్యక్రమంలో మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జ్ బడుగు లక్ష్మయ్య తెలుగుదేశం పార్టీ సభ్యత్వ తీసుకొనినారు. ఈ సభ్యత్వమును తెలంగాణ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి నన్నూ నర్సిరెడ్డి భువనగిరి పార్లమెంట్ అధ్యక్షులు కుందార కృష్ణ చారి చేతుల మీదుగా తీసుకో తీసుకోవడం జరిగినది. తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించి 43 సంవత్సరాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భంలో ఎన్టీఆర్ గారి యొక్క ఆశయాల కోసం ప్రతి ఒక్క కార్యకర్త పనిచేయాలని కోరినారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల మండల అధికార ప్రతినిధి భాష్యం రఘుపతి చౌటుప్పల మండల మున్సిపల్ అధ్యక్షులు సుంకరి జంగయ్య గౌడ్ మండల టిడిపి కార్యనిర్వ కార్యదర్శి మండల బీసీ సెల్ అధ్యక్షులు గోవిందా చారి తడక కోటేశ్వర్ మండల కార్యనిర్వాక కార్యదర్శి కుట్లగూడెం గ్రామ శాఖ అధ్యక్షుడు కందగట్ల మురళీధర్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు కర్నాటి వినయ్ కుమార్ తదితరులు పాల్గొని సభ్యత్వాన్ని తీసుకోవడం జరిగినది



## దివ్యాంగులకు నిత్యవసర సరుకులు అందజేత

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి అక్టోబర్ 26

చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలో గల లక్కారం లో ఉన్న జయశ్రీ ఫంక్షన్ హాల్ లో కర్నాటి అనిల్-స్వప్న దంపతులు సహకారంతో సివియర్ డిజిబిలిటీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు కత్తుల బాలకృష్ణ ఆధ్వర్యంలో సుమారు 50 మంది దివ్యాంగులకు ఒక్కొక్కరికి 2000 రూపాయల విలువ చొప్పున నిత్యవసరకులను శనివారం అందజేశారు. ఈ సందర్భంగా దాతలు అనిల్- స్వప్న కుటుంబ సభ్యులు మాట్లాడుతూ.. దివ్యాంగులు మనోధర్యం కోల్పోవద్దని, ధైర్యంగా ఉండాలని కోరారు. అన్ని విధాల భవిష్యత్తులో తమ సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో దివ్యాంగులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.







## బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో అటకెక్కిన పరిశుభ్రత

### - ప్రథమ పౌరురాలు మేయర్ సొంత డివిజన్ లో కూడా గుట్టలుగా చెత్త పేరుక పోయింది -అధికారులు ఉత్త - మాటలు మాని పరిశుభ్రతపై దృష్టి సారించండి - రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి

బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని వివిధ డివిజన్ లలో అధికారుల నిర్లక్ష్యం వల్ల పేరుకుపోయిన చెత్తను వెంటనే తొలగించాలని బీజేవైఎం అధ్యక్షులు రాల్ల గూడెం రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో వినూత్న నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రామకృష్ణారెడ్డి వారి నాయకులతో కలిసి వివిధ డివిజన్ లలో పర్యటించి పేరుకుపోయిన చెత్తను చూయిస్తూ అధికారుల నిర్లక్ష్యాన్ని ఎండగట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ అధికారులు మరియు మేయర్ మాటలు కోటలు దాటుతున్నాయి కానీ అభివృద్ధి విషయంలో మాత్రం పనులు ముందుకు సాగడం లేదని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మేయర్ గారి సొంత డివిజన్ లో కూడా గుట్టలుగా చెత్త పేరుకుపోయిందని సొంత డివిజన్లోని పరిస్థితి ఈ విధంగా ఉందంటే ఇక కార్పొరేషన్ వ్యాప్తంగా ఎలా ఉంటుందని ప్రశ్నించారు. వెంటనే కమిషనర్, శానిటేషన్ ఇన్స్పెక్టర్ మరియు మేయర్ గారు అన్ని డివిజన్లో పర్యటించి ఇట్టి విషయంపై దృష్టి సారించాలని లేనియెడల మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయాన్ని కాలనీ వాసులతో కలిసి ముట్టడిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు ఎ మహేందర్, గోపాల్, సాయి సంతోష్, లక్ష్మణ్, సైదులు, నరేష్, ప్రవీణ్ గౌడ్, జి మల్లేష్, శివ, మహేందర్, శ్రీనివాస్ చారి, శ్రీరాములు, రాజేష్ బిజెపి మరియు బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.



## యువత రక్తదానం అభినందనీయం

### - సబ్ కలెక్టర్ నారాయణ అమిత్

మిర్యాలగూడ అక్టోబర్ 26:- (వార్త మిర్రర్ ప్రతినిధి) ప్రాణాపాయ స్థితి, అత్యవసర పరిస్థితుల్లో రక్తదానం చేసేందుకు యువత ముందుకు రావడం అభినందనీయమని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ అమిత్ అన్నారు. పోలీస్ అమరులవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా మిర్యాలగూడ పోలీసు సబ్ డివిజన్ ఆధ్వర్యంలో చేపట్టిన రక్తదాన శిబిరాన్ని స్థానిక ఎంవిఆర్ ఫంక్షన్ హాలులో శనివారం ఆయన ప్రారంభించి మాట్లాడుతూ రక్తడానంతో ప్రాణాలు కాపాడిన వారవుతారని అన్నారు.డిఎస్పి కె. రాజ శేఖర్రాజు మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని పోలీస్ సిబ్బంది, పట్టణ పరిధిలోని యువత శిబిరంలో రక్తదానం చేసినట్లు తెలిపారు. నల్లగొండ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో చేపట్టిన రక్తదాన శిబిరంలో మొత్తం 106 మంది రక్తదానం చేసినట్లు పేర్కొన్నారు. శిబిరాన్ని స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ సందర్శించి రక్త దానం చేసి అమరులకు నిజమైన నివాళి అన్నారు. కార్యక్రమంలో మిర్యాలగూడ వన్, టూ టౌన్ సిఐలు కోట కరుణాకర్, పి.నాగార్జున, మిర్యాలగూడ రూరల్, హాలియా, నాగార్జునసాగర్ సిఐలు కె.వీరబాబు, సీఐ జనార్ధన్, బీసన్న, ఎస్ఐలు పాల్గొన్నారు.




## విద్యార్థుల ఫీజు రీయింబర్స్ మెంట్ పై పోస్టు కార్డు ఉద్యమం

సికింద్రాబాద్, వార్త మిర్రర్ అక్టోబర్ 26 ....... విద్యార్థుల సమస్యలు పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని టిఆర్ఎస్ నాయకులు శ్రీను నాయక్ ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది విద్యార్థులకు రావలసిన ఫీజు బకాయిలను విడుదల చేయకపోవడంతో కళాశాల యాజమాన్యాలు స్వచ్ఛందంగా కాలేజీలను మూసి వేస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఈ సమస్యను గుర్తించి విద్యార్థులకు రావలసిన ఫీజు బకాయిలను విడుదల చేయాలని బిఆర్ఎస్ పార్టీ విద్యార్థి నాయకుడు శ్రీను నాయక్ ఆధ్వర్యంలో హబ్సిగూడలోని ఒమేగా కళాశాల విద్యార్థుల చేత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పోస్ట్ కార్డులు రాయడం జరిగింది.ఈ సందర్భంగా శ్రీను నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన ఆరు హామీలలో యువ వికాస్ పథకం ద్వారా ఐదు లక్షల విద్యార్థి భరోసా కార్డు ఇస్తామని, అదేవిధంగా సీఎం రేవంత్ రెడ్డి పదవ తరగతి పాసైన విద్యార్థులకు 50,000 ఇంటర్మీడియట్ పాసైన విద్యార్థులకు లక్ష రూపాయలు డిగ్రీ పాసైన విద్యార్థులకు రెండు లక్షల రూపాయలు పీహెచ్డీ చేసిన విద్యార్థులకు ఐదు లక్షల రూపాయలు ఇస్తామని మోసపూరిత హామీలు ఇచ్చి అధికారాన్ని చేపట్టారని శ్రీను నాయక్ విమర్శించాడు.కాంగ్రెస్ పార్టీ ఈనాడు తాను ఇచ్చిన హామీలను నిలబెట్టకపోవడంతో పాటు కనీసం రాజ్యాంగం కల్పించిన విద్యార్థులకు సంబంధించిన ఫీజు బకాయిలను కూడా చెల్లించలేని దుస్థితిలో ఉన్నదని శ్రీను నాయక్ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎండగట్టారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విద్యార్థుల కు సంబంధించిన ఫీజు బకాయిలను విడుదల చేయాలని లేని పక్షంలో రాష్ట్రంలో ఉన్న ప్రతి డిగ్రీ కళాశాల, ఇంటర్మీడియట్ కళాశాల ,బీటెక్ కళాశాల, బీఫార్మసీ కళాశాలల నుండి భారీ ఎత్తున విద్యార్థులు పోస్టు కార్డులు రాసి రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించడానికి విద్యార్థులు సిద్ధంగా ఉంటారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉస్మానియా విశ్వవిద్యాలయం విద్యార్థి నాయకులు నవీన్ నాయక్ ప్రవీణ్ నాయక్ మరియు ఒమేగా కళాశాల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొనడం జరిగింది.



## బీసీ ఆత్మీయ సమ్మేళన జయప్రదం చేయండి

## రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ పిలుపు

దేవరకొండ అక్టోబర్ 26 వార్త మిర్రర్ :దేవరకొండ పట్టణంలో డిండి రోడ్డు వైష్ణవి ఫంక్షన్ హాల్ నందు ఈనెల 28 సోమవారం నాడు బీసీల ఆత్మీయ సమ్మేళనాన్ని ఏర్పాటు చేసుకుంటున్నాము. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, మాజీ రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య, స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ విచ్చేయుచున్నారు. ఈ సమావేశం ముఖ్య ఉద్దేశం బీసీల ఆత్మగౌరవమైన స్థానిక సంస్థ ల్లో 42% రిజర్వేషన్లు, చట్టసభలో రిజర్వేషన్లు, ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్లు, జీవో నెంబర్ 29 పై చర్చ జరుగుతుంది. కావున నియోజకవర్గంలో ఉన్నటువంటి బీసీలందరూ ఉదయం 10 గంటలకు హాజరై విజయవంతం తెలిపారు.బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఈ సమావేశంలో నియోజకవర్గంలో ఉన్నటువంటి వివిధ కుల సంఘాల అధ్యక్ష కార్యదర్శులు, బీసీ సంక్షేమ సంఘం సీనియర్ నాయకులు, మహిళ, యువజన, విద్యార్థి సంఘం నాయకులు పాల్గొన్నారు.

## నార్కట్ పల్లి అద్దంకి జాతీయ రహదారిపై

## గుర్తుతెలియని వాహనం ఢీకొని వృద్ధురాలు మృతి



మిర్యాలగూడ అక్టోబర్ 26:- (వార్త మిర్రర్ ప్రతినిధి) నార్కపల్లి అద్దంకి జాతీయ రహదారిపై తెల్లవారుజామున రెండు నుండి రెండున్నర గంటల ప్రాంతంలో 65 నుంచి 70 సంవత్సరాలున్న వృద్ధురాలిని నల్గొండ నుండి గుంటూరు వైపు వెళ్లు గుర్తుం తెలియని వాహనం మిర్యాలగూడ మండలం గూడూరు గ్రామ సమీపంలో నార్కట్ పల్లి - అద్దంకి రహదారిపై ఉన్న ఐఓసీ పెట్రోల్ బంకు దగ్గరలో అతివేగంగా నడిపి ఢీ కొట్టడంతో ఆమె అక్కడికక్కడే చనిపోయింది. అట్టి మృతురాలు వంకాయ కలర్ చీర, ఆకుపచ్చ జాకెట్ ధరించి, తెల్లని జుట్టు కలిగి ఉండి, 5.3 అడుగుల ఎత్తు ఉన్నదన్నారు. మృతురాలిని గుర్తుపట్టిన వాళ్లు మిర్యాలగూడ రూరల్ పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాలన్నారు. మృతిపై పంచాయతీ కార్యదర్శి లావురి శ్రీను ఇచ్చిన దరఖాస్తు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## తాటి చెట్టు పై నుంచిజారీ పడి గీత కార్మికునికి గాయాలు



సంస్థాన్ నారాయణపూర్ అక్టోబర్ 26:( వార్త మిర్రర్)

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన గీత కార్మికుడు బద్దం జంగయ్య (48) రోజువారీగా వృత్తిరీత్యా తాటి చెట్టు ఎక్కుతుండగా మోపు జారీ కింద పడడం జరిగింది, ప్రమాదవశాత్తు కుటుంబ సభ్యులు వెంటనే చౌటుప్పల్ ప్రభుత్వాసుపత్రికి తరలించగా చికిత్స అనంతరం ప్రస్తుతం హైదరాబాదులోని ఎల్బీనగర్ కామినేని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు,గాయాలతో బాధపడుతు చికిత్స పొందుతున్న గీత కార్మికున్నీ ఆదుకోవాలని కుటుంబ సభ్యులు కోరారు




## కాంగ్రేస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిభిరం

ఈ రోజు ఆదివాసీ గిరిజన గ్రామమైన జగన్నాథ్ పూర్ గ్రామంలో ప్రభుత్వ వైద్యుల చే ఉచిత వైద్య శిభిరం నిర్వహించడం జరిగింది. దాదాపు 85మంది అనారోగ్యం తో భాధ పడుతుండగా వారికి రక్త పరీక్షలు నిర్వహించి, వారికి వైద్యులు మందులు ఇవ్వడం జరిగింది. కాంగ్రేస్ పార్టీ నాయకుడైన పరాచ. శంకర్ వైద్యులను సంప్రదించగా వెంటనే స్పంధి%శీ%చి మా గ్రామానికి ఉచిత వైద్య శిభిరం నిర్వహించి నందుకు వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో, డాక్టర్. సతీష్ కుమార్ గారు, హెచ్. ఇ. ఓ. సాగర్ ర్వా, సూపర్ వైజర్. శ్రీనివాస్, యల్. టీ. రాజమని, యమ్. యల్. హెచ్. పి. ఝాన్సీ, ఏ.ఎన్. ఎమ్. పుష్పలత, ఆశ. వర్కర్. సింధూజ, అంగన్వాడీ టీచర్. ప్రభావతి,మాజీ సర్పంచ్. ఆత్రం. భగవంత్ ర్వా, పటేల్, సుధాకర్, కాంగ్రేస్ పార్టీ నాయకులు పరాచ. శంకర్, మారుతి, రాజు, భీర్షా, సిడం. భీమ్, సూర్య, నగేష్, తదితరులు పాల్గొన్నారు....




## బీసీ బిడ్డలారా... రాజ్యాధికారం

## కోసం ఏకమయ్యే సమయం ఆసన్నమైంది,

### - బహుజన ముక్తి పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి శిరిశాల శీనయ్య

మిర్యాలగూడ 26 అక్టోబర్,( వార్త మిర్రర్)

నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని ఎన్ఎస్పి క్యాంపు గ్రౌండ్ నందు నవంబర్ 3న, జరిగే బిసి మహా గర్జనను విజయవంతం చేయాలని శనివారం జ్యోతిరావు పూలే బీసీ భవనంలో వివిధ బీసీ సంఘాల ఆధ్వర్యంలో బీసీ జేఏసీ మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బహుజన ముక్తి పార్టీ రాష్ట్ర కార్యదర్శి శిరసాల శీనయ్య పాల్గొని సంపూర్ణ మద్దతు తెలియజేయడం జరిగింది. అగ్ర కుల వర్ణాల వర్గాల వారు రాష్ట్ర జనాభా ఆధారంగా 5 శాతంగా ఉన్న చట్టసభల్లో,ప్రభుత్వ నియామకాల్లో దాదాపుగా 85 శాతం పదవులను అనుభవిస్తున్నారని ఈ సందర్భంగా తెలియజేస్తూ ఇకనైనా బీసీలంతా ఏకమై బహుజన రాజ్యం సాధించుకోవాలని తెలియజేస్తూ నవంబర్ 3న,జరిగే బీసీ ప్రజలంతా పెద్ద ఎత్తున పాల్గొని బీసీ గర్జనను విజయవంతం చేయాలని మిర్యాలగూడ నియోజకవర్గ పరిసర ప్రాంత ప్రజలకు పిలుపునివ్వడం జరిగింది.

# ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలు అన్ని అమలు చేయాలి

## సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను



నిడమానూరు అక్టోబర్ 26 వార్త మిర్రర్ :ఎన్నికల ముందు,కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను, మండల కార్యదర్శి కందుకూరి కోటేష్ లు అన్నారు. శనివారం నిడమనూరు సిపిఎం ఆఫీసులో నిర్వహించిన వేంపాడు సిపిఎం గ్రామ శాఖ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అకాల వర్షం వల్ల రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటనెలకొరిగి తీవ్రంగా నష్టపోయారని, ఐకెపి సెంటర్లను ఏర్పాటు చేసి, ప్రజలకు మద్దతు ధర చెల్లించాలని, అకాల వర్షానికి వారి పొలాలు మొత్తం పడిపోయారని ఎకరానికి 30 వేల నష్టపరిహారం చెల్లించాలని ఆయన సందర్భంగా కోరారు. ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం అర్హులైన రైతులకు అందరికీ 2 లక్షల రూపాయల రుణమాఫీ జరగలేదని, అర్హులైన పేదలందరికీ ఇండ్లు ఇండ్లస్థలాలు కేటాయించాలని, పెన్షన్లు రేషన్ కార్డులు మంజూరు చేసి ప్రజలను ఆదుకోవాలని వారు కోరారు. గత పది సంవత్సరాలుగా అర్హులైన పేదలు ఇళ్లస్థలాలు పెన్షన్లు, రేషన్ కార్డు, లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని.. పేదల కనీస అవసరాలు తీర్చకుండా గత ప్రభుత్వ నిర్లక్ష్యం చేయడం వల్ల కుటుంబ పాలనకు చరమగీతం వాడారనీ తెలిపారు, ఎన్నికల్లో అనేక వాగ్దానాలు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు పటం కట్టారని ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన అన్ని వాగ్దానాలను అమలు చేసి ప్రజాపాలన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని వారు కోరారు. మండలంలో నిర్వహించబోయే ఇందిరమ్మ కమిటీలలో పారదర్శకత ప్రదర్శించి రాజకీయాల కతీతంగా ఎంపిక జరగాలని కమిటీలలో అన్ని రాజకీయ పార్టీలకు ప్రాధాన్యత ఇవ్వా లని, కాంగ్రెస్ పార్టీ కమిటీల్లా ఉండకూడదని వారు సూచించారు. కమిటీలలో, లబ్ధిదారుల ఎంపికలలో రాజకీయ జోక్యం లేకుండా చూడాలని, పారదర్శకత ప్రదర్శించకపోతే ప్రజా ఉద్యమాలు తప్పవని వారు సందర్భంగా హెచ్చరించారు, వెంపటి మహేష్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో వేంపాడు గ్రామ సిపిఎం శాఖ కన్వీనర్ గా ఏకగ్రీవంగా వెంపటి మహేష్ ను ఎన్నుకున్నారు, ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు మల్లికంటి చంద్రశేఖర్, కుంచెం శేఖర్, కొండ రమేష్, కూడలి నాగరాజు, మలపరాజు యాదయ్య, నడ్డి నాగరాజు, మల్లికంటి అంజయ్యలి తదితరులు పాల్గొన్నారు.



## పాడి పరిశ్రమ అభివృద్ధి ప్రణాళికలకు పశుగణన కీలకం

### - డాక్టర్ నరేష్ బోనగిరి సహాయ సంచాలకులు, పశు వైద్య మరియు పశు సంవర్ధక శాఖ

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 26 జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని శ్రీరామ్ నగర్ మరియు సింగారావుపేట గ్రామంలో నిర్వహించిన ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని డాక్టర్ నరేష్ బోనగిరి, సహాయ సంచాలకులు ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ నరేష్ బోనగిరి 21 వ పశుగణన పోస్టరును ఆవిష్కరించారు. పాడి పరిశ్రమ అభివృద్ధి ప్రణాళికలను రూపొంచడానికి పశు గణన ఎంతో కీలకమని తెలిపారు. కాబట్టి పాడి రైతులందరూ పశు గణనకు సహకరించాలని తెలిపారు. పాడి పోషణలో మెలకువలు, దూడల సంరక్షణ, సీజనల్ వ్యాధులపై పాడి రైతులకు పాలు సూచనలు చేశారు. సుమారు 160 పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేసినట్లు అదనపు పశువైద్య శస్ర చికిత్సకులు డాక్టర్ నరేష్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది రమేష్, పోచయ్య, రైతులు చంద్ర గౌడ్, మల్లేష్, బద్దం శేఖర్ రెడ్డి, అరవింద్, కృష్ణ రెడ్డి, రవి తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి జిల్లా స్థాయి కబడ్డీ పోటీలకు అలీపూర్ విద్యార్థిని



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 26

ఇటీవల జగిత్యాలలో జరిగిన జిల్లా స్థాయి పాఠశాలల అండర్ 17బాలికల కబడ్డీ పోటీల్లో అల్లీపూరు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల కు చెందిన ఏం. డి. కామర్ సుల్తానా అత్యంత ప్రతిభ కనబరచి ఈ నెల 27న రాజన్న సిరిసిల్ల జిల్లా కోడూరుపాక లో జరిగే ఉమ్మడి కరీంనగర్ జిల్లా కబడ్డి పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు ఎం. శ్రీనివాస్ తెలిపారు. ఎంపికైన విద్యార్తినిని ఉపాధ్యాయులు గ్రామపెద్దలు అభినందించారు.



## ప్రభుత్వ స్కూల్ విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

### - మున్సిపల్ చేర్మెన్ బరిగెల హేమలత రాజు గౌడ్

తుక్కుగూడ వార్త మిర్రర్ ప్రతినిధి అక్టోబర్ 26 : తుక్కుగూడ మున్సిపల్ లో పర్యటించిన చైర్ పర్సన్, తుక్కుగూడ మున్సిపాలిటీ లిమంఖాల్ ప్రభుత్వ హైస్కూల్ ,ప్రైమరీ స్కూల్, అంగన్వాడి లో టాయిలెట్స్,మధ్యాహ్నం భోజనం, డ్రింకింగ్ వాటర్, విద్యా బోధన గురించి విద్యార్థులను అడిగి సమస్య తెలుసుకున్నరు. అదేవిధంగా స్మశాన వాటికలలో స్నానాల గదులు మరియు ఇతర సమస్యల గురించి అడిగి పరిశీలించిన చైర్ పర్సన్ బరిగెల హేమలత రాజు గౌడ్.ఈ కార్యక్రమంలో లికౌన్సిలర్స్ బాకీ విలాస్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు నర్సింగ్ రాజ్, బరిగెల సుధాకర్,శేఖర్,రాజు,శివ,కిరణ్,మిట్టు గ్రామ యువకులు పాల్గొన్నారు..



## కొమ్మేపల్లి గిరిజన గురుకులంలో

## పిజిటి మ్యాథ్స్ సబ్జెక్టు దరఖాస్తుల ఆహ్వానం

దేవరకొండ అక్టోబర్ 26 వార్త మిర్రర్ :

దేవరకొండ మండలం కొమ్మేపల్లి గ్రామంలోని గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాలలో (బాలురు) లలో పిజిటి మ్యాథ్స్ సబ్జెక్టు ఆంగ్లంలో బోధించడం పార్ట్ టైం ఉపాధ్యాయులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ యేకుల రఘుపతి ఒక ప్రకటనలో ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురుకులంలో ఆంగ్లంలో బోధించడానికి పీజీటీ మ్యాథ్స్ సబ్జెక్టు కు దరఖాస్తులు కోరుతున్నామని ఆసక్తి కల అభ్యర్థులు తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాలలో దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు. అర్హతకాల అభ్యర్థులు తమ ధృవీకరణ పత్రములు జిరాక్సుతో కలిపి ఈనెల 29వ తేదీ సాయంత్రం నాలుగు గంటల వరకు గురుకులంలో సమర్పించాలని ఆయన కోరారు. అభ్యర్థుల పీజీ ఎంఎస్సీ మ్యాథ్స్ లో 55% బీఈడీ లో 50% మార్కులతో ఉత్తీర్ణతతో పాటు టెట్ అర్హత కలిగి ఉన్న పురుష అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ అవకాశాన్ని అర్హత కలిగిన వారందరూ సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు.



## బదిలీపై వెళ్లిన విద్యుత్ ఉద్యోగులకు ఘన సన్మానం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 26


జగిత్యాల జిల్లా రాయికల్ మండల సెక్షన్ పరిధి నుండి బదిలీపై వెళ్లిన విద్యుత్ అధికారులను శుక్రవారం సాయంత్రం రాయికల్ విద్యుత్ కార్యాలయంలో విద్యుత్ సిబ్బంది ఘనంగా సన్మానించారు. జగిత్యాల రూరల్ ఏడిఈ గా పనిచేసిన హరీష్ కుమార్, రాయికల్ ఏఈ అర్జున్, సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ రమేష్ బాబు, లైన్ ఇన్స్పెక్టర్ మల్లారెడ్డి, లైన్మెన్ కుమార్, అసిస్టెంట్ లైన్మెన్ నారాయణ లకు పూల గుచ్చం అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విద్యుత్ సిబ్బంది మాట్లాడుతూ బదిలీపై వెళ్తున్న అధికారులు కిందిస్థాయి ఉద్యోగులకు పూర్తి సహాయ సహకారాలు అందించారని కొనియాడారు. ప్రతి ఉద్యోగికి బదిలీ సహజమని, బదిలీపై వెళ్లిన చోట మంచి సేవలు అందించి పేరు ప్రఖ్యాతులు పొందాలని ఆకాంక్షించారు. అలాగే రాయికల్ సెక్షన్ పరిధిలోకి బదిలీపై వచ్చి నూతనంగా బాధ్యతలు స్వీకరించిన రాయికల్ ఏఈ నవీన్, సబ్ ఇంజనీర్ సంతోష్, ఎస్ఎల్ఐ దేవేందర్, ఎల్ఐ చంద్రమౌళి, లైన్మెన్ ఆంజనేయులు, ఏఎల్ఎం కుమార్ అధికారులను శాలువాలతో ఘనంగా సన్మానించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బి.లక్ష్మీరాజం, దమ్మ గంగారెడ్డి, లక్ష్మీనారాయణ, గంగరాజు, శ్రీనివాస్, అజయ్, శేఖర్, శ్రీనివాస్, కాంట్రాక్టర్ నరసింహారెడ్డి, విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## సేవ చేయడమే మా సిద్ధాంతం

## షేర్ ద విజన్" సేవా సంస్థ చైర్మన్ పొదిలి నారాయణ

సంస్థాన నారాయణపూర్ అక్టోబర్26:( వార్త మిర్రర్) నారాయణపురం: విద్యార్థులకు వృద్ధులకు అనాధలకు తమ శక్తి మేరకు సేవ చేయడమే తమ సంస్థ సిద్ధాంతమని షేర్ ద విజన్ సేవా సంస్థ చైర్మన్ పొదిలి నారాయణ తెలిపారు. సంస్థాన్ నారాయణపురం మండలం పుట్టపాక లోని శ్రీ యాదాద్రి సేవా ఆశ్రమం లోని అనాథ లకు ఏడాదికి సరిపడా నిత్యవసర సరుకులు, ఫ్యాన్లు, గ్రైండర్, గీజర్, ఇతర వస్తువులు ఆయన చేతుల మీదుగా శనివారం అందజేశారు. నారాయణ మాట్లాడుతూ, సమాజానికి తమ వంతు సేవ చేయాలనే భావన ఉన్న మిత్రులందరికీ 2013లో సేవా సంస్థను ప్రారంభించామని తెలిపారు. వృద్ధాశ్రమాలకు, అనాధ ఆశ్రమాలకు నిత్యావసర సరుకులతో పాటు అవసరమైన వస్తువులు, పాఠశాలల విద్యార్థులకు నోట్ బుక్స్, కంప్యూటర్లు అందిస్తున్నట్టు చెప్పారు. కుష్టు వ్యాధిగ్రస్తుల కాలనీల్లో సదుపాయాలు కల్పించామని తెలిపారు. కోవిడ్ సమయంలో 2000 నిత్యవసర సరుకుల కిట్లు పేదలకు పంపిణీ చేసినట్టు వెల్లడించారు. సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని వివరించారు. మారుమూలన ఉన్న తమ ఆశ్రమాన్ని వెతుక్కుంటూ వచ్చి ఏడాదికి సరిపడా రూ. రెండు లక్షల విలువైన సరుకులను అందించినందుకు ఆశ్రమం నిర్వాహకులు, అనాధ వృద్ధులు, సేవా సంస్థ చైర్మన్ నారాయణను సన్మానించారు. అతని దయ హృదయానికి కృతజ్ఞతలు తెలిపారు. శ్రీ యాదాద్రి వృద్ధాశ్రమం ట్రస్టు చైర్మన్ వర్కాల చంద్రశేఖర్, కార్యదర్శి రావిరాల మల్లేష్, ఉపాధ్యక్షులు చిట్యాల వెంకటరెడ్డి, గజం హనుమంతు, సభ్యులు కేశిరెడ్డి యాదరెడ్డి, వనం స్వామి, గజం రమేష్, కోన మల్లేష్ తదితరులు పాల్గొన్నారు. దయచేసి ఈ సేవా వార్తను తమరి పత్రికలో ప్రచురించి దాతలను ప్రోత్సహించగలరని ప్రార్థిస్తున్నాము



## పోచమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించిన భోగ శ్రావణి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 26

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కిష్టంపెట్ గ్రామంలో ఇటీవల నూతనంగా విగ్రహ ప్రతిష్ట చేసిన శ్రీ బొంబాయి పోచమ్మ తల్లి దేవాలయంలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జ్ డా. బోగ శ్రావణిఈ కార్యక్రమంలో బిజెపి గ్రామ శాఖ అధ్యక్షులు ఆడెపు సురేష్, సిరిపురపు సురేష్, పొట్టవతిని గంగాధర్, మారుపాక రమేష్, హరికృష్ణ, మధుక్రిష్ణ, మహేష్, గంగాధర్, నరేందర్, సతీష్, ఆదిరెడ్డి, రవి, సుధాకర్, సతీష్, లింగారెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు మరియు తదితరులు పాల్గొన్నారు.అనంతరం రాయికల్ పట్టణంలోని స్థానిక శివాలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జ్ డా. బోగ శ్రావణి. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కల్లెడ ధర్మపురి రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు కురుమ మల్లారెడ్డి పట్టణ ఉపాధ్యక్షులు కునారపు భూమేష్ దళిత మోర్చా అధ్యక్షులు బన్న సంజీవ్ కార్యదర్శి సామల సతీష్ భూత్ అధ్యక్షులు మరియు నాయకులు ఎల్లగౌడ్ మరంపల్లి శేఖర్ లింగంపల్లి రాజేష్ బట్టు నాగరాజు రామన్న కైరం సుదర్శన్.సింగాణి సతీష్.మరియు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు ఎనగంధుల రమేష్. కడకుంట్ల జగదీష్.సభ్యులు పాల్గొన్నారు.



## జాతీయ పశు గణన పోస్టర్లు ఆవిష్కరించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ, అక్టోబర్ 26:-పశుసంవర్ధక శాఖ మిర్యాలగూడ డివిజన్ లో 21వ జాతీయ పశుగణన ఈ నెల 25 నుండి ఫిబ్రవరి 28, 2025 వరకు గ్రామాల్లో ప్రతి ఇంటి నుండి పశువులు, జీవాలు డేటా సేకరించి లైవ్ స్టాక్ సెన్సెస్ యాప్ లో ఆన్లైన్ చేయడం జరుగుతుందని, రైతులందరూ పశువుల సమగ్ర సమాచారాన్ని అందించి సహకరించాలని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ కోరారు. శనివారం పశు గణన పోస్టర్లను ఆయన స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో మిర్యాలగూడ పశుసంవార్థక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ శంకర్ రావు,తుంగపాడు డాక్టర్ జ్ఞానేశ్వర్ ప్రసాద్, ఆలగడప డాక్టర్ నాయిని దుర్గారమాదేవి,దామరచర్ల డాక్టర్ సందీప్, కొండ్ర పోలు డాక్టర్ స్వప్న,అడవిదేవులపల్లి డాక్టర్ మేఘ్యనాయక్, పశు వైద్య జెవిఓ జానీ పాషా, విఏలు అసిము, శ్రీకాంత్, గోపాలమిత్ర సూపర్వైజర్ శివారెడ్డి పాల్గొన్నారు



## ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ నియామకం పట్ల హర్షం

### - వీసీ ని మర్యాదపూర్వకంగా కలిసిన టి పి సి సి ఆ రాష్ట్ర నాయకులు, ఓయూ జేఏసీ నాయకులు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ అక్టోబర్ 26... ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ను టిపిసిసి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.టిపి సి సి రాష్ట్ర నాయకులు దరువు ఎల్లన్న,దుర్గం భాస్కర్, ఓయూ జేఏసీ చైర్మెన్ కొత్తపల్లి తిరుపతి ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉస్మానియా యూనివర్సిటీలో నాణ్యమైన విద్యను అందరికి అందుబాటులోకి తీసుకువచ్చే విధంగా విద్య విధి విధానాలు ఉండాలని, అంతేకాకుండా విద్య విద్యార్థుల నైపుణ్యాలను మెరుగుపరిచే విధంగా ఉండాలని అందుకు విద్యావస్థలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టవల్సిన అవసరం ఉందన్నారు.విద్యను పరిశ్రమల కు అనుసంధానం చేయవలసిన ఆవశ్యకత ఎంతో ఉందన్నారు. అందుకు ప్రభుత్వం నియమించిన ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ గారి తో విద్యలో సమూల మార్పులు మరియు ఉపాధి అవకాశాలు చోటుచేసుకుంటాయని అనే ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ నియామకం పట్ల హర్షం వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో గజరాజు జోషి, ప్రశాంత్, గోపాల్, అరుణ్, దేవేందర్, ఆంజనేయులు, శోభన్, శ్రీనివాస్, ప్రవీణ్, సంతోష్ పాల్గొన్నారు.



## వరిధాన్యము కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి అక్టోబర్ 26

చౌటుప్పల్ మండలంలోని అంకిరెడ్డిగూడెం , పంతంగి, గుండ్ల బావి,వరిధాన్యము కొనుగోలు కేంద్రాలను సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. తనంతరం మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యానికి కొనుగోలు కేంద్రంలోని మద్దతు ధర లభిస్తుందని సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి అన్నారు. దళారుల మాటలని నమ్మి రైతులు మోసపోవద్దు రైతులందరూ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలనిఅన్నారు.. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు, సింగిల్ విండో డైరెక్టర్ చిన్నగోని అంజయ్య గౌడ్, బాతరాజు సాయిలు,బొడ్డు పద్మ, మాజీ మార్కెట్ చైర్మన్ చీర్క సంజీవరెడ్డి, మాజీ సర్పంచులు సూరి మల్లేష్ గౌడ్, బాతురాజు సత్యం,అంతటి రమేష్ గౌడ్, రైతులు మల్లేశం,సాయిలు, బాలరాజు,ధర్మారెడ్డి, శ్రీధర్ రెడ్డి, శ్రీను రెడ్డి, తదితరులు పాల్గొన్నారు..



## ప్రతి ఒక్కరూ భక్తి భావం పెంపొందించుకోవాలి

### - ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్,

వార్త మిర్ర శంషాబాద్ ప్రతి ఒక్కరూ భక్తి భావం పెంపొందించుకోవాలని ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ అన్నారు.శనివారం శంషాబాద్ మండల పరిధిలోని మదన్ పల్లి పాత తండాలో మాజీ వైస్ ఎంపీపీ నీలా మోహన్ నాయక్ ఆధ్వర్యంలో 18 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన సేవాలాల్ ఆలయ ముఖ ద్వారా కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యేక పూజలు చేసి అనంతరం ఆలయం ముఖద్వారాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... బంజారాల అభివృద్ధికి సేవలాల్ చేసిన కృషిని కొనియాడారు. హిందూ ధర్మం గొప్పతనాన్ని బంజారాలకు తెలియజేసిన సంస్కారణాలకు శ్రీకారం చుట్టారన్నారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ మాజీ జెడ్పిటిసి సభ్యురాలు నీరటి తన్విరాజ్, సీనియర్ నాయకుల చంద్రారెడ్డి, వెంకటేష్ గౌడ్, దండు ఇస్తారి, ఆంజనేయులు, జగన్ గౌడ్, కోటేశ్వర్ గౌడ్, అనేగౌని శ్రీకాంత్ గౌడ్, గుడాల కృష్ణ,రామ్నాథ్,సురేష్, రమేష్ పటేల్, అశోక్, మనోజ్ పటేల్,హైమద్ అలీ,ప్రభాకర్ యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగ సమస్యలను గాలికి వదిలేసిన ప్రజాపాలన ప్రభుత్వం

### పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలి

### ఫీజులు విడుదల కాక చదువులు సాగేదెలా

### విడుదల గాని స్కాలర్షిప్ అంధకారంలో విద్యార్థుల భవిష్యత్తు

### ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు





వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి అక్టోబర్ 26

తెలంగాణ రాష్ట్రంలో ఉన్న విద్యారంగ సమస్యలను పట్టించుకోకుండా ప్రభుత్వం పాలనను కొనసాగిస్తుందని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు అన్నారు , శనివారం రోజున చౌటుప్పల్ మండలం కేంద్రంలో స్కాలర్షిప్ల ఫీజు రియంబర్స్మెంట్, విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ చౌటుప్పల్ మండల కమిటీ ఆధ్వర్యంలో వేలాది మంది విద్యార్థులతోటి గాంధీ పార్క్ నుండి ర్యాలీగా వెళ్లి చౌటుప్పల్ ఆర్డీవో కార్యాలయం ముట్టడి నిర్వహించడం జరిగింది, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వ మాదిరిగానే ఈ ప్రభుత్వం విద్యారంగాన్ని విస్మరించిందని, మూడు సంవత్సరాలుగా 6300 కోట్లు స్కాలర్షిప్ల ఫీజు రియంబర్స్మెంట్ రాక విద్యార్థులు అల్లాడిపోతున్నారని తెలిపారు. పత్రికా ప్రకటనకే పరిమితం అవుతున్న ఈ ప్రభుత్వం హామీల విషయంలో శూన్యం ప్రదర్శిస్తుందని, తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులు ప్రైవేట్ యాజమాన్యాలు కళాశాలల బందు చేసే పరిస్థితి నెలకొన్నదని తెలియజేశారు. విద్యార్థులు రోడ్లపై నిరసన కార్యక్రమాలు చేపట్టిన ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు, తెలంగాణలో విద్యార్థుల సమస్యల గోడును వినేది ఎవరని వారు అన్నారు,ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి విద్యారంగ సమస్యలను ఫీజు రియంబర్స్ స్కాలర్షిప్లను విడుదల చేయాలని కోరారు, స్కాలర్షిప్ విడుదల చేయకుంటే మండలంలోని ఎక్కడికక్కడ మంత్రులను,ఎమ్మెల్యేను, అధికారులను అడ్డుకుంటామని, అదేవిధంగా జిల్లా మంత్రి గారైన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారిని చౌటుప్పల్ అడ్డుకుంటామని హెచ్చరించడం జరుగుతుంది, కావున ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ను విడుదల చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు ఈ ధర్నాకు డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు పల్లె మధు కృష్ణ మద్దతు తెలపడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ చౌటుప్పల్ మండల ఉపాధ్యక్షులు తిగుళ్ల శ్రీనివాస్ ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు జగన్ నాయక్, పట్టణ అధ్యక్షులు దాసరి ప్రకాష్, మండల కమిటీ సభ్యులు రుద్రగోని మధు, రామ్ ,నందు, విక్రమ్, నందు, అఖిల, అక్షయ, నందీశ్వర్ తదితరులు పాల్గొన్నారు..

# శ్రీ చైతన్య,నారాయణ విద్యాసంస్థల క్రిమినల్ కేసు నమోదు చేయాలి

### ముందస్తూ ఇంటర్ అడ్మిషన్లు చేస్తున్న పిఆర్వోలు, సహకరిస్తున్న విద్యా సంస్థలు క్రిమినల్ కేసు నమోదు చేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్





పి.ఏ.పల్లి అక్టోబర్ 26 వార్త మిర్రర్ :భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కమిటీ సమావేశం పి.ఏ.పల్లి మండల కేంద్రము లో డివిజన్ అధ్యక్షుడు రమావత్ లక్ష్మణ్ నాయక్ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశం లో ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్ ఖమ్మంపాటి శంకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో శ్రీచైతన్య, నారాయణ కార్పొరేట్ విద్యాసంస్థలు అప్పుడే 10వ.తరగతి చదువుతున్న విద్యార్థుల దగ్గరకు వెళ్ళి కొన్ని ప్రయివేటు విద్యా సంస్థలలో కీ వెళ్ళీ విద్యార్థులను ఇబ్బందులకు గురి చేయడం జరుగుతుంది .డోనేషన్ల పేరుతో ఇప్పుడు అడ్మిషన్లు తీసుకుంటే ఫీజు లో రాయితీ ఇస్తా మంటూ , విద్యార్థులను, విద్యార్థుల తల్లిదండ్రులను మాయ మాటలు చెప్పి మోసం చేస్తున్న నారా యణ, శ్రీ చైతన్య విద్యాసంస్థల గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. విద్యార్థుల వద్దకు వస్తున్న శ్రీచైతన్య, నారాయణ విద్యా సంస్థల పిఆర్వోలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేయాలని కోరారు. శ్రీ చైతన్య నారాయణ విద్యాసంస్థలలో విద్యార్థులను చేర్పించకండి మీ పిల్లల ప్రాణాలను తీసుకోకండి అని విద్యార్థుల తల్లిదండ్రులకు భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ విజ్ఞప్తి చేస్తుంది అన్నారు. ముందస్తు అడ్మిషన్లకు సహకరిస్తున్న ప్రైవేటు విద్యాసంస్థల గుర్తింపులను రద్దు చేయాలని తక్షణమే జిల్లా డీఈవో విద్యాశాఖ మరియు జిల్లా కలెక్టర్ ఆ విద్యాసంస్థలకు ముందస్తు అడ్మిషన్లను నిలిపివేయలని చెప్పేసి ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు. నారాయణ చైతన్య విద్యాసంస్థలు ముందస్తు ఇంటర్ అడ్మిషన్లు చేస్తే సహకరిస్తున్న విద్యాసంస్థల ముందు భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ప్రత్యక్షమైన ఆందోళనలకు పూనుకుంటుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో నారాయణ చైతన్య విద్యాసంస్థలలో విద్యార్థులను మానసిక ఇబ్బందులకు గురి చేస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులను మానసికంగా ఇబ్బంది పెడుతున్నారని అన్నారు .శ్రీచై తన్య , నారాయణ విద్యాసంస్థలు ఆత్మహత్య నిలయాలుగా మారాయని ఆవేదన వ్యక్తం చేయ డం జరిగింది. విద్యార్థుల రక్తాన్ని తాగుతూ శ్రీ చైతన్య నారాయణ విద్యాసంస్థలు విద్య ను అంగట్లో సరుకుగా మార్చిడం జరిగింది. నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఏ ప్రభుత్వ ప్రైవేటు విద్యా సంస్థలు ముందస్తు అడ్మిషన్లు చేసిన ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా వ్యాప్తంగా ఆందోళనకు పిలుపునివ్వడం జరుగుతుంది అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి బుడిగ వేంకటేష్,ఇద్ది రాములు,జై చరణ్,పొట్ల రాకేష్,దున్న రవి,సంతోష్, సాయి తేజ, జన్నలగడ్డ చరణ్,హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఐటీఐ అడ్మిషన్లకు ఈ నెల 30వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలి

### -ప్రభుత్వ ఐటిఐ కళాశాల ప్రిన్సిపల్ జి దేవానంద్ -



మందమర్రి అక్టోబర్ 26: వార్త మిర్రర్ ప్రతినిధి

పట్టణంలోని ప్రభుత్వ ఐటీఐ లో ఆగస్టు-2024 సెక్షన్ కొరకు ఎన్ సి వి టి ప్యాట్రన్ క్రింద వివిధ ఇంజనీరింగ్, నాన్-ఇంజనీరింగ్ ట్రేడ్స్ లలో శిక్షణ పొందేందుకు అభ్యర్థులు ఈ నెల 30వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వ ఐటిఐ కళాశాల ప్రిన్సిపల్ జి దేవానంద్ తెలిపారు. ప్రభుత్వ ఐటిఐ, ఎటిసి లలో 7వ దఫా అడ్మిషన్లకు ఆన్లైన్ లో దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని, అభ్యర్థులు వెబ్సైట్ ద్వారా తమ ఒరిజినల్ ధృవపత్రాలతో దరఖాస్తు చేసుకోవాలని, ఆన్లైన్ లో దరఖాస్తు చేసే సమయంలో పేరు, తండ్రి పేరు, తల్లి పేరు, పుట్టిన తేది ఇతర వివరాలను ఎస్ ఎస్ సి మెమో ఆధారంగా నమోదు చేయాలని, ఒకసారి ఆన్లైన్ దరఖాస్తు చేసి సీటు పొందిన తరువాత ఎలాంటి మార్పులు, చేర్పులకు అవకాశం ఉండదని, మొబైల్ నంబర్, ఈ-మెయిల్ అడ్రస్లు సంబంధిత అభ్యర్థివి మాత్రమే నమోదు చేయాలని తెలిపారు. డ్రాఫ్ట్ మెన్ సివిల్ ట్రేడ్ లో 13 ఖాళీలు, బేసిక్ డిసైనర్ అండ్ వర్చువల్ వెరిఫైయర్ (మెకానికల్-ఎటిసి) ట్రేడ్ లో 14 ఖాళీలు ఉన్నాయని, ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.





## మిర్యాలగూడలో మున్సిపల్ అనుమతి లేని షాపు లకు నోటీసులు ఇచ్చిన. మున్సిపల్ అధికారులు

మిర్యాలగూడ అక్టోబర్ 26:- (వార్త మిర్రర్ ప్రతినిధి) మిర్యాలగూడ పట్టణంలో నడి బోడ్డున ఉన్న అక్రమ, అనుమతి లేని ఫుట్ వేర్ షాపు నిర్మాణాన్ని 15 రోజుల్లో తొలగించాలని లేకుంటే చట్టపర చర్యలు తీసుకుంటామని మిర్యాలగూడ మున్సిపల్ కమిషనర్ ఎండీ.యూసుఫ్ శనివారం జారీ చేసిన ఆదేశాల్లో పేర్కొన్నారు. సర్వే నంబర్ 992లో ఎసిసి, ఐరన్ రేకులతో అనుమతి లేకుండా, అక్రమంగా నిర్మించిన చెప్పుల దుకాణం అద్దెకు ఇచ్చిన భూ భాగస్వాములకు దుకాణం నిర్వహిస్తున్న వారికి, ఈ నెల 19న నోటీసులు అందజేశారు. 7 రోజుల్లో సమాధానం ఇవ్వాలని కోరారు. అయితే సరైన సమాధానం రాలేదని అందుకే తుది నోటీసు ఇచ్చామని కమిషనర్ అన్నారు. సంతృప్తికర సమాధానం ఇవ్వకుంటే దుకాణంపై తుది నోటీసు ఇచ్చామని కమిషనర్ అన్నారు. నోటీసు అందిన 15 రోజుల్లో అనుమతి లేని, అక్రమ నిర్మాణం తొలగించకుంటే ఈ తుది నోటీసుకు స్పందించకుంటే సెక్షన్ 178 మున్సిపల్ యాక్టు 2019 కింద ఎలాంటి నోటీసు ఇవ్వకుండా చర్యలు తీసుకుంటామని నోటీసులో హెచ్చరించారు. నోటీసులను భూమి భాగస్వాములు మున్సిపల్ కౌన్సిలర్ ఉదయ భాస్కర్, జి. సైదిరెడ్డిలకు అందజేశామని తెలిపారు. భూమి రెవిన్యూ అధికారులు చూస్తారని తమ సబ్జెక్టు కాదని ఆయన అన్నారు.



## మాలల పాదయాత్రను విజయవంతం చేయాలి

### -జాతీయ మాల మహానాడు మండల అధ్యక్షులు ఈద లింగయ్య-

మందమర్రి అక్టోబర్ 26: వార్త మిర్రర్ ప్రతినిధి

ఎస్సి వర్గీకరణను వ్యతిరేకిస్తూ దళితుల ఐక్యత కోసం భద్రాచలం నుండి హైదరాబాద్ వరకు ప్రారంభమైన మాలల మహా పాదయాత్రను విజయవంతం చేయాలని జాతీయ మాల మహానాడు మండల అధ్యక్షులు ఈద లింగయ్య కోరారు.శనివారం మండలంలోని శంకర్ పల్లి గ్రామ పంచాయతీలో మాలల మహా పాదయాత్ర కరపత్రాలను ఆవిష్కరించి ఆయన మాట్లాడారు. దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు గత ఆగస్టులో ఇచ్చిన ఎస్సీ ఎస్టీ వర్గీకరణ తీర్పు అంబేద్కర్ ఆశయాలకు గొడ్డలి పెట్టని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సి ఎస్టీ వర్గీకరణ రాష్ట్రాల పరిధిలో చేసుకోవచ్చని సుప్రీంకోర్టు ఇచ్చిన గైడ్ లైన్స్ రాజ్యాంగ మౌలిక సూత్రాలకు విరుద్ధమని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మాలల జనాభా తక్కువని అశాస్త్రీయ అసంబద్ధ లెక్కలు చూపిస్తూ రాజకీయ పార్టీలను ప్రభుత్వాలను ఒకవర్గం వారు బ్లాక్ మెయిల్ చేస్తూ సమాజాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారని ఆయన మండి పడ్డారు.దేశంలోని మనువాదులు కలిసి దళితులను విభజించాలని చూడడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని దీనిని ప్రతి ఒక్కరు వ్యతిరేకించాలని ఆయన కోరారు.మండలంలోని మాల సోదరులు ఈనెల 25 నుండి చేపట్టనున్న మహా పాదయాత్రలో మాలలు, అనుబంధ కులాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేడ రాజన్న ఉపాధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, కార్యదర్శి భోగే రాజన్న, కోశాధికారి కల్లు శంకర్, నాయకులు సల్లం పోశం కిరణ్ గంపల నరసయ్య రాజేష్ గోష్క లింగయ్య రాజేష్, ఈసారపు రాజమల్లు, గంపల సుమలత, గోషిక సుమలత,సల్లం లక్ష్మి లు పాల్గొన్నారు.





## కేకే ఓసీపీలో మహిళా ఉద్యోగులకు కౌన్సిలింగ్

మందమర్రి అక్టోబర్ 26: వార్త మిర్రర్ ప్రతినిధి

ఏరియాలోని కె.కె ఓసిపిలో విదులు నిర్వహిస్తున్న మహిళ బదిలీ వర్కర్లు / జనరల్ మజ్దూర్ లకు సర్ఫేస్ లోగల 16 డెసిగ్నేషన్లో నియమించేందుకు కౌన్సిలింగ్ నిర్వహించారు.శనివారం కేకే ఓసీపీలో ఏరియా ఎస్ఓటు జిఎం రాజేశ్వర్ రెడ్డి,పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, డిజిఎం ఐఇడి రాజన్న, డాక్టర్ ఎం జయవాని,ఏరియా హాస్పిటల్ రామకృష్ణాపూర్ ల ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఓటు జిఎం రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ మహిళ బదిలీ వర్కర్లు జనరల్ మజ్దూర్లు తాము ఎంచుకున్న ఉద్యోగాలకు అనుగుణంగా తగిన శిక్షణ అందించి సంబంధిత ఉద్యోగాలకు నియమించడం జరుగుతుందన్నారు.కావున ఈ అవకాశాన్ని మహిళ బదిలీ వర్కర్లు జనరల్ మజ్దూర్ లు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కేకే ఓసి ప్రాజెక్ట్ అధికారి మల్లయ్య, కేకే ఓసి గని మేనేజర్ రామరాజు,ఏఐటీయూసీ కే.కే ఓసి ఫిట్ సెక్రటరీ ఎం.కుమార స్వామి,సంక్షేమ అధికారి సందీప్ లు పాల్గొన్నారు.